వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 31, డిసెంబర్ 2023 16 పేజీలు



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు



9లో..

- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలి
- ప్రజల ఇబ్బందుల తొలగించడమే ప్రభుత్వ లక్ష్యం
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క

**ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

# గడీల నుండి.... గ్రామాలకు



- ఓరుగల్లులో ప్రజాపాలనకు విశేష స్పందన
- గ్రామాల్లో జనజాతర
- వేల సంఖ్యల్లో వినతులు
- గ్రామసభల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ, బిజీ
- ప్రజాపాలనకు రెండు రోజులు బ్రేక్
- జనవరి 2 నుండి 6 వరకు తిరిగి ప్రజాపాలన

వివరాలు 9 లో..

9 పేజీలో



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలను అమలుపర్చడంలో సీఎం రేవంత్ టీమ్ దూకుడు పెంచింది. ఎన్నికల మ్యానిఫేస్టో సందర్భంగా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామిని గడప గడపకు తీసుకెళ్లడానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో 12 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే గ్రామ సభలలో పాల్గొంటూ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కాగా గత 14 సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిదులు వచ్చి వినతులు స్వీకరిస్తున్న నేపథ్యంలో గ్రామంలో జనజాతర తలపిస్తుంది. ప్రజల నుండి వేల సంఖ్యల్లో వినతులు రావడం నూతనంగా ఎన్నికైనా ఎమ్మెల్యేలు, అధికారులు, గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. కాగా ఒక హన్మకొండ జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా 91622 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయా లేదా అనే ప్రజల సందేహాలను నివృతి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే ఆరు గ్యారంటీలు రెండు గ్యారంటీలను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. మిగతా గ్యారటీలను ఒక్కొక్కటిగా వంద రోజుల్లో అమలు చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే....

- ఆధార్ కోసం బేజార్
- ఆరు గ్యారంటీల వేళ కార్డు అప్‌డేట్ కోసం జనం తిప్పలు
- ఆధార్, మీ సేవా, గ్యాస్ సెంటర్లలో పడిగాపులు
- అడ్రస్, ఫోన్ నంబర్ల మార్పు కోసం ఇక్కట్లు

వివరాలు 2 లో..




# కిటకిట

**ప్రభాతవార్త, వరంగల్ :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం పథకంలోని ఆరు గ్యారంటీల అమలుకు ఈ నెల 28 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఇందుకు రేషన్‌కార్డుతో పాటు ఆధార్‌కార్డు జిరాక్స్‌కాపీలను పొందుపరచాలని సూచించారు. ఈ క్రమంలో ఆధార్ కార్డు ఉంటేనే ఆరు గ్యారంటీల వర్తిస్తాయని పుకారు లేచింది. దీంతో జనం తమ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకునేందుకు ఆధార్, మీ సేవా సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. అడ్రస్, ఫోన్ నంబర్ల తదితర మార్పులతో కొత్త కార్డులు పొందేందుకు ఎగబడుతున్నారు. గంటల కొద్ది ఆధార్, మీసేవా సెంటర్లలో పడిగాపులు కాస్తున్నారు. అయితే ప్రస్తుత ఆరు గ్యారంటీలకు చేస్తున్న దరఖాస్తులకు ఆధార్ ఆప్‌డేట్ అవసరం లేదని అధికారులు చెబుతున్నా ప్రజలు పట్టించుకోకుండా సెంటర్లకు వెళ్లి పరేషాన్ అవుతున్నారు. అలాగే గ్యాస్ సెంటర్లలో ఈ-కేవైసీ కోసం కూడా జనంతో కిటకిటలాడుతున్నాయి.

**తప్పని తిప్పలు**
జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు స్వీకరిస్తుండగా, గడువులోగా ఆధార్, ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకునేందుకు

## మహాలక్ష్మి సరే... ఆ ఇంట్లో నిరుద్యోగ భృతికి చేయూత ?

**వయోపరిమితి దాటిన విద్యావంతుల ప్రశ్న!**



**పరకాల-ప్రభాతవార్త:**
ప్రభుత్వం ఇటీవల ఎవరికైనా పింఛన్ వస్తే వారు చేయూత పథకానికి అర్హులు కాదని ప్రకటించింది. తల్లిదండ్రుల ఇంటి నుంచి వేరు పడి అద్దె ఇంటిలో ఉంటున్న వారు ప్రభుత్వం ప్రకటించిన నాలుగు గ్యారంటీలు అమలు చేయడం పట్ల సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు ఒక కుటుంబానికి ఉమ్మడిగా ఉన్నప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డులు పొంది ఉఉన్నారు. కుటుంబంలో సభ్యుల సంఖ్య పెరగడంతో ఆ ఉమ్మడి కుటుంబం ఇంటి నెంబర్ మీదనే ఆధార్ కార్డు పొంది అద్దె నివాసాల్లో కాపురాలు కొనసాగిస్తున్నారు. అయితే ఉమ్మడి కుటుంబాల్లో ఎవరైనా పింఛన్ తీసుకుంటే....

2 లో..

## ఎంజీఎంలో.... షార్ట్ సర్క్యూట్

2 పేజీలో...

**సర్జికల్ వార్డులో కాలిపోయిన విద్యుత్ వైర్లు**
**వెంటిలేటర్ పని చేయక పోవడంతో రోగి మృతి ?**

**ప్రభాతవార్త, వరంగల్ :**
ఎంజీఎం ఆస్పత్రిలో శుక్రవారం అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్ జరిగింది. అర్ధరాత్రి 12 గంటల సమయంలో సర్జికల్ వార్డు నుంచి ఏఎంసీ విభాగానికి అనుసంధానంగా ఉండే విద్యుత్ వైర్లు షార్ట్‌సర్క్యూట్‌కు గురు య్యాయి. దీంతో ఒక్క సారిగా భారీగా శబ్ధం



## ముగ్గురు చిన్నారులకు కరోనా

**ఎంజీఎంలో చికిత్స... వివరాలు వెల్లడించిన సూపరింటెండెంట్ చంద్రశేఖర్**



2లో..

**ప్రభాతవార్త, వరంగల్**
ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ముగ్గరి చిన్నారులకు కోవిడ్ పాజి టివ్‌గా నిర్ధారణ అయిందని, వీరు ఎంజీ ఎంలో చికిత్స పొందు తున్నారని సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. దీంతో ఎంజీఎంలోని పిల్లలు వార్డులో 20పడకలతో ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వరంగల్ నగరానికి చెందిన ఒక సంవత్సరం....

# కిటకిట



మొదటి పేజీ తరువాయి

చేసుకునేందుకు జనం కేంద్రాలలో క్యూ కడుతున్నారు. జిల్లాలో 16 ఆధార్ సెంటర్లు,110 మీ సేవా కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా, ఎక్కడ చూసిన వందల సంఖ్యలో ప్రజలు గుమ్మి గూడుతున్నారు. అధికారులు సైతం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ అప్‌డేట్ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడంతో ఆర్జీదారులు పరేషాన్ అవుతున్నారు.

**అధికారులు స్పష్టత ఇవ్వాలి..**

ఆధార్ అప్‌డేట్ కోసం తప్పనిసరిగా ఫింగర్ ప్రింట్స్ తీసుకోవాల్సి వస్తున్నది. ఇందు కోసం ఒక్కొక్కరికి దాదాపు 5 నుంచి 10 నిమిషాలు సమ యం తీసు కుంటుంది. ఒక్కోసారి అంత కంటే ఎక్కువ టైం పడు తుంది. ఇదే సమయంలో కేంద్రాలకు వందలాదిగా తాకిడి ఉంటుంది. దీంతో కొందరు పొద్దంతా కేంద్రాల వద్దనే పడి గాపులు కాస్తూ ఇబ్బందులకు గురవు తున్నారు. అభయ హస్తం కోసం ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి కాకున్నా అసత్య ప్రచారం నమ్మి జనం తిప్పలు పడు తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం గానీ, జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం

**-ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని సోమ్లతండా గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ధరఖాస్తు ఫారాలను జాగ్రత్తగా నింపాలని, ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. ఫారాలను నింపడానికి మనషులను కూడా ఏర్పాటు చేశామన్నారు. అందరికి ధరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని ఎవరు కూడా జీరాక్స్ సెంటర్‌లో తీసుకోవద్దని డబ్బులు వృదా చేసుకోవద్దన్నారు. తమకు ఎవైతే అవసరం ఉన్నాయో వాటిని మాత్రమే టిక్ చేసుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఎమైనా ఉంటే తెల్ల పేపర్ మీద వ్రాసి వాటికోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో వాటిని అందజేయాలన్నారు. ధరఖాస్తు ఫారలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని ఎవైనా తప్పులు ఉంటే మీదే పూర్తి బాధ్యత అన్నారు. ఒక్కరోజు పనికి వెళ్లకుండా ఇంటివద్దనే ఉండి తమ ధరఖాస్తును అధికారులకు అందజేసి వారికి సహకరించాలన్నారు. ఈ రోజు స్టేజి మీద నుండి మాట్లాడుతుంటే నాకు సంతోషంగా ఉందని మీ బిడ్డగా



మీకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమ అనంతరం లంబాడగిరిజన భాషలో అర్ధమయ్యే విధంగా ఆరు గ్యారెంటిలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్‌ను ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో అలివేలు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, సర్పంచ్ ఇస్లావత్ బాలాజీనాయక్, సింగిల్ విండో చైర్మన్ ఈరమ్మ, ఉపసర్పంచ్ భూక్య సుజాతఅమర్‌సింగ్, ఎంపిటిసి భూక్య రామచంద్రునాయక్, వార్డు సభ్యులు, గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకన్న, కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ, యూత్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి సరే...ఆ ఇంట్లో నిరుద్యోగ

# భృతికి చేయూత ?

మొదటి పేజీ తరువాయి

కుటుంబం నుంచి వేరుపడి జీవిస్తున్న వారి పరిస్థితి ఏమిటనే సందేహాలు పలువురు వేరే కాపురంలో నివసిస్తున్న ఆరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అలాంటి కుటుంబాల నుంచి పట్టభద్రులుగా విద్యనభ్యసించిన వారు ఉన్నారు.నిరుద్యోగ సమస్యతో కూలి నాది చేసుకొని జీవనం కొనసాగించిన వారు ఉన్నారు.ప్రస్తుతం ఆ నిరుద్యోగులు ఎలాంటి పనులు చేయలేని స్థితిలో బతుకుతున్నారన్న విషయాన్ని కూడా ఆరోగ్యారెంటీలలో ప్రభుత్వం గుర్తించాలని పరకాల నియోజకవర్గ నిరుద్యోగులు కోరుతున్నారు.గత పాలకులు 57 ఏళ్లకే ఆసరా పింఛన్, నిరుద్యోగ భృతి అంటూ రెండు పర్యాయాలుగా మోసగించారని వారు ఆరోపణలు,నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో ప్రస్తుత నూతన ప్రభుత్వం మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి, చేయూత లబ్దిదారుల విషయంలో ప్రధానంగా దృష్టి సాధించాలని పరకాల ప్రాంతాన్ని నిరుద్యోగులు మహాలక్ష్మి పథకం అర్హులు కోరుతున్నారు.

## ఎంజీఎంలో

# షార్ట్‌సర్క్యూట్

మొదటి పేజీ తరువాయి

భారీగా శబ్ధం వినిపించింది. జనరేటర్లు ఉన్నప్పటికి వైర్లు పేలిపోవడంతో పనిచేయకుండా పోయాయి. దీంతో రోగులు, వారి బంధువులు ఉలిక్కిపడ్డారు. అలాగే సర్జికల్ వార్డు, ఏఎంసీ వార్డులో వెంటిలెటర్‌పై ఉన్న రోగులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కొంత మంది రోగులను వెంటనే కేఎంసీలోని సూపర్‌స్పెషాలిటీకి తరలించారు. కాగా ఎంజీఎంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో నర్సంపేట మండలం రాజేశ్వరపల్లి గ్రామానికి చెందిన బిక్షపతి(45) మృతి చెందాడని బంధువులు తెలిపారు. బిక్షపతి శ్వాస సంబంధిత వ్యాధితో ఎంజీఎంలో చికిత్స పొందుతున్నాడు. విద్యుత్ అంతరాయంతో కాసేపు వరకు పనిచేసిన వెంటిలేటర్ తర్వాత నిలిచిపోయింది. జనరేటర్ కుడా పనిచేయలేదు. దీంతో ఒక్కసారి వెంటిలేటర్ ఆఫ్ కావడంతో బిక్షపతి మృతి చెందారని తెలిపారు.

# పేదవారికి 6గ్యారంటీలు అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం**

**-ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా చర్యలు**

**-ప్రజలు అవినీతి రహిత పాలన పారదర్శకంగా అందించాలి..**


**-ప్రజలు ఉన్న ఇతర సమస్యల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు**

**-ధన్వాడ నుంచి బూర్గుపల్లి గ్రామం వరకు 3కోట్లతో రోడ్డు నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన**

**ధన్వాడలో నిర్వహించిన ప్రజాపాలన సభలో కలెక్టర్‌తో కలిసి పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు**

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6గ్యారంటీ పథకాలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాతో కలిసి రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. గ్రామసభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశంను వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..తన తండ్రి సమయం నుండి ఇప్పటి వరకు అన్ని పరిస్థితులలో తమ కుటుంబానికి ధన్వాడ గ్రామం అండగా ఉందని, తన ఎదుగుదలకు స్ఫూర్తి అందించిన గ్రామానికి అన్ని రకాల అండగా ఉంటానని మంత్రి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ యంత్రంగమే ప్రజల వద్దకు వచ్చి గ్యారంటీ పథకాల దరఖాస్తులు స్వీకరించడం కోసం ప్రజాపాలన కార్యాక్రమం చేపట్టడం జరిగిందని, ప్రజలు జనవరి 6వరకు తమ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు సమర్పించవచ్చని మంత్రి అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగకుండా వారి సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారుడి సమస్య మన పరిధిలో లేకపోతే ఆవిషయం తెలియజేస్తూ సమాధానం రాయాలని, తహశీల్దార్ కార్యాలయం, పోలీ స్టేషన్‌లలె ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజాపాలనలో ప్రభుత్వం నుంచి ప్రజలకు పూర్తి పారదర్శకంగా సేవలు అందించాలని, ఎక్కడ చినకన అవినీతి ఆస్కారం రావద్దని మంత్రి అధికారులను హెచ్చరించారు. ప్రజలకు నూతన ప్రభుత్వం ఇప్పటికే 2గ్యారంటీలను అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా పనిచేసే మహిళా కుటుంబాలు నెలకు రూ.3వేల వరకు మిగులుతున్నాయన్నాయని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసేవల పరిమితి 5లక్షల నుంచి 10లక్షలకు పెంచడం జరిగిందని, దీని ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. మహలక్ష్మీ, చేయూత, ఇందరిమ్మ ఇండ్ల, రైతు భరోసా, గృహజ్యోతి పథకాలకు ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అర్హులైన వారికి త్వరలో నూతన రేషన్ కార్డులు సైతం పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాల అసలైన లబ్దిదారులకు అందే విధంగా ప్రజలకు సైతం అధికారులకు




సహకరించాలరని మంత్రి కోరారు. ప్రజలకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన సభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ధన్వాడ గ్రామ సమగ్రాభివృద్ధికి కట్టుఇట్టమైన చర్యలు తీసుకుంటామనిచ త్వరలో 3కోట్ల రూపాయల ఖర్చుతో ధన్వాడ నుంచి బూర్గుపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. కాటారం మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ..డిసెంబర్ 24న ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ సమావేశంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్ 9నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, మిగిలిన పథకాల లబ్దిదారుల ఎంపికకోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నియమించి ప్రజాపాలన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలకు అవసరమైన దరఖాస్తు ఫారం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తమ వివిరాలు తెలియజేసి ప్రజలు దరఖాస్తులు సమర్పించాలని, ప్రభుత్వ పథకాల అమలు ఎవరి ఫైరవీలతో కాదని, కేవలం ప్రభుత్వం జారీ చేసిన మారగ్దర్వకాల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ డా. కె.నారాయణ, ఎంపిపిలు పంతకాని సమ్మయ్య, చింతలపల్లి మలహల్‌రావు, ఎంపిటీసీ మమత, సర్పంచ్ నరేష్. జ్పీటీసీలు, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు, యంపిఓ ఆర్. ఉపేంద్రయ్య, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ టికెట్ కొమ్మూరికి కేటాయించాలి

*జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*
జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి భువనగిరి పార్లమెంట్ ఎంపీ టికెట్ కేటాయించాలని పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి కోరారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి భువనగిరి పార్లమెంట్ ఎంపీ టికెట్



కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే స్థానికుడైన కొమ్మూరిప్రతాప్‌రెడ్డి వల్లనే అవుతుందని, గతంలో ఆయన చేసిన రిజర్వాయర్లు, పాఠశాలలకోసం ఇచ్చిన భూమి తన సొంత ఖర్చుతో అనేక అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యకర్తల అభివృద్ధికోసం పాటుపడుతారని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ అందరికి అందుబాటులో ఉన్న నాయకుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వాల నరినసంగరాజు, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, గంగం నర్సింహారెడ్డి, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, రంగరాజు ప్రవీణ్‌కుమార్, లింగాల నర్సిరెడ్డి, గుండా శ్రీధర్, తుపాకుల రాములు, వంశీధర్‌రెడ్డి, సుదగోని కృష్ణ, గుజ్జుల మధు, తొట్టెకృష్ణ, హనుమత్‌రెడ్డి, దుర్గేశ్, యాదగిరి, సంతోష్, సంజీవ్‌రెడ్డి, పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గానికి ముత్యాల సత్యనారాయణ రాజీనామా

**-మాతృసంస్థ న్యూడెమోక్రసీలో ముత్యాల సత్యనారాయణతో పాటు 40 కుటుంబాల చేరికలు**


*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




బూర్గంపహాడ్ మండలం సారపాకలో సిపి(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గానికి రాజీనామా చేసి మాతృ సంస్థలోని కొనసాగుతామని ఆ పార్టీ నాయకులు ముత్యాల సత్యనారాయణతో పాటు 40 కుటుంబాలు శనివారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, పాల్వంచ, బూర్గంపహాడ్ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు, డివిజన్ నాయకులు వైఎస్ రెడ్డి సమక్షంలో చేరారు. అనంతరం ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాల అవసరాల రిత్యా ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యూడెమోక్రసీ మాతృ సంస్థ సరైన మార్గం అని ఎంచుకొని ఇందులో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, లక్ష్మణ్, భీముడు, అలివేలు, శ్రావణి, పద్మ, శాంత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలను సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు శనివారం మూడవ రోజు దుమ్ముగూడెం మండలంలో జరిగాయి. గ్రామసభలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సందర్శించారు. మండల పరిధిలోని తూరుబాక, కే.దంతెనం, గ్రామపంచాయతీలలో జరుగుతున్న గ్రామసభలను ఆయన పరిశీలించారు. ప్రజలు ఇస్తున్న దరఖాస్తుల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్క లబ్ధిదారుడి నుండి దరఖాస్తులను పూర్తి స్థాయిలో స్వీకరించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజలు కూడా సంయమనం పాటించి గ్రామసభలకు వచ్చే అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొత్తి కోయ కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలం ఇరవెండి, మోతె గ్రామపంచాయతీల పరిధిలోని ఇరవెండి గుంపు, మూతె చింతకుంట గ్రామాల్లో ఉన్నటువంటి 50 గొత్తి కోయ కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఏకం ఆర్థిక సాయంతో చచేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగల్ల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా చలి రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాకా అశోక్‌ల ద్వారా ఈ ప్రాతంలోని గొత్తి కోయ కుటుంబాల అవసరాలను తెలుసుకొని జనజీవనానికి దూరంగా అడవి మధ్యలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నటువంటి గొత్తి కోయ కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, వీరి అవసరాల దృశ్య ఇంకా ఏదైనా అవకాశం ఉంటే సాయం చేస్తామని తెలియజేశారు. గొత్తి కోయ ప్రజలు ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావుని మా పిల్లల చదువుకోసం కూడా పుస్తకాలు, బ్యాగులు మొదలగునవి సమాయం చేయాలని కోరగా వెంకటేశ్వరావు చేతన ఫౌండేషన్ ప్రెసిడెంట్, ఫౌండర్ అయినటువంటి వెనిగళ్ల రవి దృష్టికి తీసుకెళ్లి మీకు కావాల్సిన సహాయం తప్పకుండా చేసే విధంగా ప్రయత్నిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కాకా అశోక్, రామచంద్రపురం గ్రామస్తుడు ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాస రెడ్డి, ఉదయ్, లోకేష్, రామచంద్రపురం గ్రామ యూత్ పాల్గొన్నారు.

## పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎడమండి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*
పలువురు మంత్రులను హైదరాబాదులో సెక్రటేరియట్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ కంటి రోసి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛంతో పాటు శ్రీ సీతారాముల ప్రతిమను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన కలిసిన వారిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రకుంటతండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ రవీందర్ తండ్రి సూక్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ శనివారం పరామర్శించారు. మృతుడు సూక్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మొదుగు వెంకన్న, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి.

**-ఎస్సై గట్ల సుధాకర్.**

*టేకుమట్ల డిసెంబర్ 30, ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకోవాలని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై గట్ల సుధాకర్ మాట్లాడుతూ గడిచిన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాబోయే నూతన సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా హద్దులు మీరు ప్రవర్తిస్తే చట్టం పరిధిలో కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖారే ఆదేశానుసారం మండలంలో శాంతి పద్ధతుల పరిరక్షణ కై ప్రజలందరూ సహకరించాలని, నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని ప్రజలు మద్యం సేవించి అర్ధరాత్రి వేళ రోడ్ల పై వచ్చి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని, రోడ్లపై గుంపులుగా చేరి కేకులు కట్ చేయడం బాణాసంచా కాల్చడం, గుంపులు గుంపులుగా చేరి కేరింతలు కొట్టడం లాంటివి చేయకూడదని, ఆనందోత్సాహాలను పరస్కరించుకొని మద్యం సేవించి డిజేలతో పెద్ద ఎత్తున శబ్దాలు చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అవుతాయని, డిసెంబర్ 31 రాత్రి వేళల్లో మద్యం సేవించి వాహనం నడిపే వారి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధమని, చట్టాన్ని అతిక్రమించి మద్యం సేవిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు.

## మానవత్వం చాటుకున్న సోమన్న

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



తాను పుట్టిన గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు ధనవంతు సహాయం అందించాలని ఉద్దేశంతో నిరుపేదలకు స్వెటర్లు, దుప్పట్లు నిత్యవసర సరుకులు సోమన్న శనివారం పంపిణీ చేశారు. గ్రామంలోని తన స్నేహితులు ద్వారా గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలను గుర్తించి వారికి తన వంతు సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఆ యువకుడిని పలువురు అభినందిస్తున్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## -కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్
## -కాటారంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు. శనివారం సాయంత్రం కాటారం మండలకేంద్రంలో కాటారం ఎస్ఐ అభినవ్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ను నిర్వహించారు. ఈసందర్భంగా రోడ్డుపై వచ్చిపోయే వాహనదారులను నిలువరించి వారినుండి బ్రీతింగ్ టెస్టులను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ.. డిసెంబర్ 31ని పురస్కరించుకొని కొంతమంది అతిగా ఆల్కహాల్ సేవించి వాహనాలను నడుపడం మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనే పరిస్థితులు ఉన్నాయని, తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని, కావున పోలీసు యంత్రాంగం



వాటి నివారణ కోసం ఎప్పటికప్పుడు వాహన తనిఖీలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సివిల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన జడ్పీటీసీ కోమల

*మల్హర్‌రావు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌ను జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడల్ స్కూల్‌తో పాటు అనుబంధంగా ఉండే హస్టల్లో కలియ తిరిగి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న మాదృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి ఐడితెల స్వరూప-రాజయ్య, సర్పంచ్ జనగామ స్వరూప-బాపు, మత్స్యశాఖ



రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య, దబ్బెట నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించి ఆదుకోవాలి

### -యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

తొమ్మిదేళ్ల అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్ట నష్టాలు ఎదుర్కొని అహర్నిశలు కృషి చేశామని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులతో పాటు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించి యూత్ కాంగ్రెస్ నాయకులను ఆదుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ అరాచకాలు,ఆగడాలు తట్టుకొని,ఎన్నో తప్పుడు కేసులు బనాయించిన కానీ వాటిని ఎదుర్కొని పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన యూత్ కాంగ్రెస్ నాయకులకి రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవిలో యువతకు సముచితమైన స్థానం కల్పించి యువతను ప్రోత్సహించాలని కోరారు.

# ప్రజాపాలన కేంద్రాలను సందర్శించిన అదనపు ఎస్పీ

*రేగొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మండలకేంద్రంతో పాటు బాగిర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన కేంద్రాలను శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఆంగోతు నరేష్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల వద్ద ప్రజలు కూయ పద్ధతి పాటించి తమ యొక్క దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇవ్వాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాల వద్ద సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరించాలని ప్రజలకు ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఆర్ఐ నరేష్, రేగొండ రెండవ ఎస్ఐ మాధవ్, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో నూతన సంవత్సర వేడుకలు

*మల్హర్‌రావు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో చిన్నారులు కేకుల కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. ఈసందర్భంగా కర స్పా ండెంట్ వాల శశిధర్‌రావు విద్యార్థులకు తల్లిదండ్రులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వసూళ్ళ రాజాలు

*వెంకటాపురం(నూగూరు),డిశంబర్30,ప్రభాతవార్త:*

ఇంతక ముందు గ్రామాల్లో యువత అంటే చెడు అలవాటులకి దూరంగా ఉంటూ ఎవరి వ్యవసాయ పనుల్లో వారు నిమగ్నం అయి ఎవరి పనులు వారు చేసుకుంటూ ఉండేవారు ఇప్పుడు ట్రెండ్ మారింది.మండల పరిధిలోని పాత్రాపురం పంచాయతీ పరిధికి చెందిన కొంత మంది గ్రూప్‌లుగా ఏర్పడి ఏలాగైన డబ్బు సంపాదించి వాటితో జల్సాలు చేయాలని భావించిన కొందరు వారు అనుకున్నదే తడవుగా పగలు అంతా పాపం తెగ రెస్ట్ తీసుకొని రాత్రి వేళల్లో ఉద్యోగలానే డ్యూటీలు ఎక్కుతున్నారు వీళ్ళ ప్రధానమైన పని రాత్రివేళల్లో పశువులని తరలించే వారు,సారా బెల్లం తరలించేవారు వీరి టార్గెట్ అటువంటి వాహనాలు ఆపి వారితో గోడవపడి అయిన డబ్బు గుంజడమే పనిగా పెట్టుకుంటున్నారు.ఇంకేముంది రాత్రివేళల్లో వచ్చే వాహనాలు అపడమే పనిగా పెట్టుకోని వాహనాలు ఆపి అది సాదరణ వాహనం అయితే వెళ్ళమనడం అది కాకుండా పశువులు,సారాబెల్లం తరలించే వాహనాలు అయితే వీరికి పంట పండినట్లే ఇక్కడ మొదలు అవుతుంది వీరి యాక్టింగ్ మొదట వచ్చిన బ్యాచ్ వాళ్ళు నీకాగితాలు ఏవి నీకు అనుమతులు ఉన్నాయా నువ్వు ఎలా తీసుకువెళ్తవ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ రేంజ్‌లో రెచ్చిపోతారు దింతో భయానికి గురి అయిన పశువుల తరలించే వాహదారులు ఎంతోకొంత ముట్టజెబుతాం అనే ప్రయత్నం చేయడంతో వీరు ససేమేరా అంటారు ఇప్పుడు ఇంకో బ్యాచ్ ఎంట్రీ ఇచ్చి ఎంత ఇస్తావ్ చెప్పు సెట్ చేస్తాం అని రంగంలోకి దిగి తక్కువ డబ్బు అయితే కుదరదు చాలా మంది ఉన్నారు అందరికి రావాలిగా ఏదో ఒక రేటు నువ్వు నీ ఓనర్ మాట్లాడుకోని చెప్పు అని డబ్బులు గుంజుతారు ఇలా రోజు వీరికి నిత్యకృత్యం ఇదే కాక ఏపి వారాల్లో ఎక్కువ పశువులగా వాహనాలు వస్తాయో వీరికి బాగాతెలుసు ఇంకా అలాంటి రోజు ఓవర్‌టైం కూడా పనిచేసి వచ్చిన డబ్బును ఎంత మంది పాల్గొన్నారో అందరూ పంపకాలు చేసుకోని జల్సాలు చేయడం వీరి పని.ఎటువంటి అక్రమైన పని జరుగుతుంటే దానిని అడ్డుకుంటే దానిని సంబందిత శాఖకి తెలియజేసి వారికి శిక్ష పడేలా చేయాలి అదివారు చూసుకుంటారు వీరే గ్రామాల్లో పోలీసుల్లా వాహనాలు ఆపి డబ్బుల గుంజాడానికి అలవాటు పడటం విస్మయానికి గురిచేస్తుంది.వీరు వాహనాలు ఆపే సమయంలో వీపరితంగా మద్యం సేవించి ఇష్టారీతిన వ్యవరించడంతోపాటు అదే సమాయాల్లో వచ్చే సాదరణ వాహనాలు,ఇసుక తరలించే లారీలను ఆసమయంలో ఏది వస్తే అది అపడం వారి టార్గెట్ వాహనాలు అయితే డబ్బు వసూలు చేయడం వచ్చిన డబ్బుతో తాగి తూగడం అని స్థానికులు తెలిపారు.ఈనైట్ టైమ్ వసూళ్ళ రాయుళ్ళపై పోలీసులు దృష్టి సారించకపోతే ఇటువంటి వారు ప్రతి గ్రామంలో తయారై ఈజీ మనికి అలవాటు పడి యువత చెడుదారి పట్టే ప్రమాదం ఉంది మొక్క దశలో ఉన్నప్పుడే ఇటువంటి వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటే తప్పా ఇటువంటి వారి అగడాలు అపకపోగా మరింత రెచ్చిపోయి మితిమీరి చేష్టలు చేసే అవకాశం ఉంది. స్థానికులు సైతం వీరి అగడాలు అధికం అయ్యాయి అని పోలీసుశాఖ నిఘా పెట్టి ఈపంచాయతీ పరిధిలో ఈవసూళ్ళ రాయూళ్ళపై చర్యలు తీసుకోవాలి కోరుకుంటున్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలి

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని ప్రజాపాలన గ్రామ సభలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం పథకాల కంటే మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే సంకల్పంలో ప్రజాపాలన మా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మొదలుపెట్టారని అర్హులైన లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద దరఖాస్తు ఫారాలు అందించే కార్యక్రమం మా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.ప్రతి గ్రామ సభలో మా పార్టీ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ సోదరులు వాలంటీర్లుగా ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూ ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొంకపాక ఉపసర్పంచ్ రంగు రంజిత్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాషా, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, పార్టీ నాయకులు దుర్గేష్, సీనియర్ నాయకులు వసంతరావు, దౌలత్‌నగర్ నగరం గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకటేశ్వర్లు, బిసి సెల్ మండల అధ్యక్షులు బందెల వెంకన్న, సీనియర్ నాయకులు ఐలయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ జయప్రకాష్‌కు జర్నలిస్టుల నివాళ్లు



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

దింగత ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ సోదరుడు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లా వెంకటరమణ బావమరిది కుసుమ జయప్రకాష్‌కు పలువురు టీయూడబ్ల్యూజే(ఐజేయు) నాయకలు శనివారం నివాళ్ల అర్పించారు. ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మృతిచెందిన కుసుమ జయప్రకాష్ స్వగ్రామం అయిన ములుగు జిల్లా మల్లంపల్లిలో జయప్రకాష్ చిత్రపటం వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన క్యాదర్శులు, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టు పిన్నింటి గోపాల్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు, కంకణాల సంతోష్, ఎం.రజినీకుమార్, గజ్జి రమేష్, రాచకొండ కొటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులో పెండింగ్ ఈ చల్లాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోండి

వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వాహనదారులు గడువులో పెండింగ్‌లో ఈ చలాన్లను చెల్లించి డబ్బు ఆదా చేసుకోవాల్సిందిగా వరంగల్ పోలీస్ కమీషనర్ వాహనదారులకు సూచించారు. ఈ చలాన్ పెండింగ్‌లో ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడంతో ఈ రాయితీ ప్రజల్లో అవగాహన తీసుకురావడం కోసం వరంగల్ కమీషనర్ పోలీసులు రూపొందించిన సోషల్ మీడియా ప్రచారాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమీషనర్, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులు, డిస్ట్రిక్ న్యాయసేవ విభాగం చైర్ పర్సన్ యం. కృష్ణమూర్తి, రాధాదేవి, హనుమకొండ వరంగల్ జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి, రమాదేవి హనుమకొండ వరంగల్ జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి, డీఎల్ఎస్ఎ. కార్యదర్శులు జే.ఉపేందర్‌రావు, యం సాయికుమార్‌తో కలిసి ఆవిష్కరించారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రేస్ నాయకులు

గార్ల, డిసెంబర్30 ప్రభాతవార్త:

గార్ల మండల నూతన ఎస్సైగా పదవీబాధ్యలు బాధ్యతలు చేపట్టిన నిమ్మతోట జీనత్‌కుమార్‌ను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రేస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, ఉపాద్యాయ సంఘం నాయకులు వీరన్న,లు నాయకులు ఎస్సైను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు కోలాకుమార్, జాటోత్ రమేష్, హతీరాం, వీరన్న, తదితరులున్నారు.



## జాతీయ నేతలతో బిజెపి క్యాలెండర్

-డాక్టర్ కాళీ ప్రసాద్



పరకాల, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జాతీయ నాయకుల ఫోటోలతో బిజెపి క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషకరమని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు.శనివారం పట్టణలంలోని బిజెపి కార్యాలయంలో మార్త రాజభద్రయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన క్యాలెండర్ జాతీయ నాయకులతో ముద్రించడంతో చాలా సంతోషకరంగా ఉందని వారి యొక్క ఘనతను చాటి చెప్పే విధంగా తయారు చేసినందుకు రాజభద్రయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, మేకల రాజవీర్, ములుక ప్రసాద్,పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, సంగ పురుషోత్తం, మెంతుల సురేష్, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, మామిల్లపెల్లి సారంగపాణి, పావుశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభకు సగం మహిళలకు టికెట్ ఇవ్వాలి

తెలంగాణ బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్



పరకాల, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో సగం స్థానాలలో మహిళలకు టికెట్లు ఇవ్వాలని తెలంగాణ బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బర్కం రామ్మోహన్ అధ్యక్షతన బహుజన సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు అనేక సార్లు నిరసనలు వ్యక్తం చేసి వినతిపత్రాలు సమర్పించిన పాలకులు స్పందించలేదన్నారు. మహిళా బిల్లును గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన ప్రతిపక్షాలు వ్యతిరేకించాలయని తెలిపారు. లోక్ సభ ఎన్నికలలో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కూరకుల భారతికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శేఖర్, పద్మావతి, సుగుణ, ఉదయ్, పాపిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి

పరకాల, డిసెంబర్ 30, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫేస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. వంటింటి గ్యాస్ రూ.500లకే ఇస్తామని చెప్పిన విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేయాలన్నారు. ఇళ్లులేని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రూ. 5లక్షలు అందజేయాలని, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్దులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసరా పింఛన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. పెన్షన్‌కు అర్హులైన కొత్త వారు మాత్రమే చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి, నాయకులు పసుల రాజేష్, ఆయా శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిఎల్‌వర్మని సన్మానించిన పగడాల కాళీప్రసాద్‌రావు



ప్రభాతవార్త- బాలసముద్రం:

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయంలో విశ్వకర్మ యోజన అవగాహన సదస్సుఉకు ముఖ్య అతిథిగా కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ, మంత్రివర్యులు, బీఎల్‌వర్మ పాల్గొని ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్రమోడి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా దేశంలో ఉన్న చేతి వృత్తుల వారికి ఆర్థిక పరిపృష్టి కల్పించడమే కాక పేదల ప్రజలందరికి ఎంతో ఉపయోగపడుతుందని కులవృత్తులను ప్రోత్సహించడం ద్వారా పేద ప్రజలకు ఆర్థిక స్వాలంబన జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం బిఎల్ వర్మని డా.కాళీప్రసాద్ సన్మానించారు.

## లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన

5,848 పెండింగ్ కేసుల పరిష్కరణ




ప్రభాతవార్త, వరంగల్ :

వరంగల్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన వచ్చింది. మొత్తం 5,848 పెండింగ్ కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. జిల్లా న్యాయ సేవా సదనంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్లు కె.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి మాట్లాడుతూ రాజీపడే కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టుకు హాజరై కేసుకు పరిష్కరించుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పించిన వాహనాల పెండింగ్ చలాన్ల రాయితీపై చెల్లింపు కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. హనుమకొండ ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ స్నేహపూరిత వాతవరణంలో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీపడాలని కక్షిదారులకు సూచించారు. రాజీమార్గమే రాజ మార్గమని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ కేసులను పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా వరంగల్‌లో 5, నర్సంపేట 1, హనుమకొండ జిల్లాలో 6, పర్కాలలో 1 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు వై.సత్యేంద్ర, వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సాయికుమార్, హనుమకొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఉపేందర్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్‌భాషా, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్‌మోహన్, వై.శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీఎల్ఎస్ఏ మెంబర్లు ఈశ్వర్‌నాథ్, ఈవీవీ శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం ఉండి...!!

కొండపర్తి, లావ్వాలా రోడ్డు అధ్వనంగా ఉండటంపై అసంతృప్తి

మొండెల తోవు, గొత్తే కోయల సమస్యల పరిష్కరానికి చర్యలు

జలగలంచె వంతెన రోడ్డును బాగు చేయండి

అడవి బిడ్డలకు ఆసరాగా అధికారులు నిలవాలి

అర్హులైన వారందరికీ 6 గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు

శిశు సంక్షేమ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**మేడారం ప్రభాతవార్త:**
ఏజెన్సీ గ్రామాలలోని పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇక నుంచి గ్రామాల అభివృద్ధి ప్రగతి బాటలు వేస్తామని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ప్రజాపాలనలో భాగంగా తాడ్వాయి మండలం లావ్వాలా గ్రామాన్ని సందర్శించారు. కంకర రాళ్ళు లేసి రోడ్డు అధ్వనంగా ఉండటంతో ఇదేమి రోడ్డని, గిరిజనులు నివసిస్తున్న గిరిజనులు నివసిస్తున్న గ్రామాలకు వెళ్ళే రోడ్లు ఈ విధంగా ఉంటే ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన రోడ్డు నుంచి కాళి నడకన లావ్వాలా గ్రామానికి వెళ్లారు. 5 కిలో మీటర్ల దూరం రోడ్డు ఇలానే ఉంది. దీంతో అధికారుల తీరుపై మండిపడ్డారు. అనంతరం సమీపంలోని గొత్తికోయల గూడెం చేరుకున్నారు. వారికి కావల్సిన వినతిపత్రలను మంత్రికి సమర్పించారు. తప్పకుండా తీరుస్తామని తెలిపారు. అక్కడికి సమీపంలో గల మొండెలతోగూడెంను సందర్శించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాలను గొత్తికోయ గిరిజనులు మంత్రికి ఇచ్చారు. ఇక్కడ నెలకొన్న సమస్యలు త్రాగునీరు, ఆరోగ్యం, కరెంటు సమస్య పరిష్కారించాలని కోరారు. అనంతరం కొండపర్తి వెళ్తుండగా మార్గం మధ్యలో జగలంచె వంతెన వద్ద ఆగారు. రోడ్డుపై గుంతలు పడి వాహనలు నడవలేని విధంగా ఉంది. ఈ రోడ్డు ఇలా ఎంత కాలం ఉంటుంది. బాగు చేయమని అధికారులను ఆదేశించారు. సమీపంలోని కొండపర్తి గ్రామాన్ని సందర్శించారు. గిరిజనులు మంత్రి రాకను చూసి పూలమాలలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ.. ఏజెన్సీ పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రధాన రోడ్డు నుంచి కొండపర్తి ఊరిలోకి రోడ్డు నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా అభివృద్ధి కొండపర్తి గ్రామం వెనుకబడి ఉందన్నారు. ఇక్కడ సమస్యలన్ని తమ దృష్టికి తీసుకువచ్చారు. కానుక తప్పకుండా అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు జరుగుతుందని అన్నారర. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీఓ అంకిత్, జిల్లా వైద్య అధికారి ఆల్లెం అప్పయ్య, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, డిఎస్పి రవీందర్, ఓఎస్డి అశోక్, పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ ఓంకారి యాదవ్, వివిధ శాఖల అధికారులు వెంబటి ఉన్నారు.





## ములుగు వార్త

## కాంగ్రేస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ




**వెంకటాపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు, లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,ఏఈఓ జ్యోతిరాణి, ఉపాధ్యాయుడు ఎస్. రమేష్, ఆర్ఐ సిహెచ్. కిరణ్ కుమార్, ఏఎస్ఐ వేణుగోపాల్, జెఎల్ఎం కృష్ణాకర్, ఆశ వర్కర్ రత్నం సుమలత, సిఏ పెరక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారనికి జాతీయ హోదా కల్పించాలి..!!

భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు, నిధుల కొరత ఉంటుంది

ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేస్తేనే జాతర అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం ఇందుకు చొరవ చూపాలి

కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

మహబూబాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**మేడారం ప్రభాతవార్త:**
ఆసియా ఖడంలోనే అతిపెద్ద కుంభమేళగా పేరుపొందిన మేడారనికి జాతీయ హోదా కల్పించాలని మహబూబాబాద్ ఎంపీ కవిత అన్నారు. శనివారం మేడారన్ని సందర్శించి, దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు తగినట్లుగా సౌకర్యాలను కల్పించుటకు నిధుల కొరత ఉంటుందని, అది లేకుండా చేయాలని అన్నారు. అంతేకాకుండా చాలా జాతరల నుంచి సరిపడా నిధులు లేక సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అందుకోసం ప్రత్యేక ప్యాకేజీని మంజూరు చేస్తేనే జాతర అభివృద్ధి సాధ్యం అన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం చొరవ చూపాలని అన్నారు. ఆరు నెలల క్రితం కేంద్ర మంత్రులు మేడారం వచ్చిన సందర్భంగా జాతీయ హోదాని కల్పిస్తామని, ఇందుకోసం ప్రధాన మంత్రి మోడీని ఒప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దూర ప్రాంతల నుంచి వేలాదిగా




భక్తులు వస్తున్నందున సరైన సౌకర్యాలు లేకా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడితేనే సౌకర్య కల్పన అధికారులు చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కానీ కేంద్రం ప్రత్యేక దృష్టి చూపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం మేడారంపై దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, సీనియర్ నాయులు పసునూరి ధాయకర్ రావు, జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మణ్ బాబు, మండల ప్రెసిడెంట్ మల్లయ్య, జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి వివిధ మండలాలకు చెందిన నాయకులు, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య, పత్తి గోపాల్ రెడ్డి, ఆలేటి ఇంద్ర రెడ్డి, సల్లూరు లక్ష్మణ్, సిద్ధబోయిన వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కడుపు కోత

**పరకాల- ప్రభాతవార్త:**
నవమాసాలు బిడ్డను కడుపులో మోసిన తల్లులను ప్రసవ సమయంలో కడుపు కోత మిగులుతోంది. పరకాలలో సిజెరియన్లు విపరీతంగా పెరిగిపోయినట్టు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. 75 శాతం కత్తెర కాన్పులేనని తేల్చేస్తున్నాయి. పట్టణంలోని కొన్ని ఆస్పత్రుల్లో 98 శాతం కోత ప్రసవాలనే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పరకాలలో సుమారు 30 ప్రయివేటు నర్సింగ్‌హోం ఆసుపత్రులున్నాయి. వీటితో సుమారు 10 ఆసుపత్రుల్లో మాత్రమే ప్రసవాలు జరుగుతున్నాయి. ఆయా ప్రయివేటు ఆస్పత్రుల్లో సుమారు 75 శాతం సిజేరియన్ ప్రసవాలు జరిగాయి. గర్భిణులకు మాయమాటలు చెప్పి ఆర్థిక లబ్ధి కోసమే ప్రయివేటు వైద్యులు ఇలా కోత కాన్పులు చేసేస్తున్నారని విమర్శలొస్తున్నాయి.

### సిజేరియన్లకు కళ్లెం పడేనా...?

ప్రయివేటు ఆసుపత్రుల్లో సుమారు 90 శాతం సిజేరియన్ కాన్పులు చేస్తున్నారని ఈ- బర్త్ విధానం ద్వారా బహిర్గతమైంది. ప్రయివేటు ఆస్పత్తుల్లో సాధారణ ప్రసవమైతే రూ. 20వేల నుంచి రూ.30వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. శస్త్ర చికిత్సల ద్వారా కాన్పులు జరిగితే రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. శస్త్ర చికిత్స ద్వారా కాన్పు చేస్తే భవిష్యత్‌లో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముంది. తప్పనిసరి అయితే తప్పా శస్త్ర చికిత్స చేయకూడదు. ప్రయివేటు ఆస్పత్తులపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నిఘా కొరవడటంతోనే సిజేరియన్ ప్రసవాలు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిజేరియన్ ప్రసవాలు కట్టడికి వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శుభకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల, డిసెంబర్30 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుడు, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, మండల కాంగ్రేస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, నాయకులతో కలిసి ఆయన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొని తేనేటి విందు స్వీకరించారు. ఈకార్యక్రమంలో నాయకులు హతీరాంనాయక్, కోలాకుమార్, రావూజీనాయక్, అశోక్, పసుపులేటి రామారావు, మోతుర్కారి విద్యాసాగర్, ఇమ్రాన్, పిల్లలమర్రి వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో తొలిమెట్టును విజయవంతం చేయాలి

బోధనలో టిఎల్ఎం వినియోగించాలి

వర్క్ బుక్స్ విద్యార్థుల చేత రాయించాలి

తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల



**ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
ప్రభుత్వ బడుల్లో చదువును అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆమె ప్రభాతవార్తతో శనివారం మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, గణితం పాఠ్యాంశాల్లో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు.

లెసన్ ప్లాన్, పాఠ్య పుస్తకం, వర్క్ బుక్ మూడింటిని అనుసంధానం చేస్తూ ఉపాధ్యాయుడు బోధన చేయాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధన చేసే సమయంలో టిఎల్ఎం తయారు చేసుకొని దాని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులను ఆసక్తిగా పాఠం వింటారని, విజ్ఞానం పెంపొందించుకుంటారని ఆమె అన్నారు. వర్క్ పుస్తకాల్లో వారంతపు పరీక్ష నిర్వహించాలని, ఎప్పటికప్పుడు ట్రాక్‌లో నమోదు చేయాలని షర్మిల తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ తొలిమెట్టును విజయవంతంగా అమలు చేయాలని ఆమె పేర్కొన్నారు.

# రాములోరి అక్షింతలతో ప్రదర్శన



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలతో ఖమ్మం నగరం గాంధీ చౌక్‌లో శోభా యాత్ర జరిగింది. భక్తుల అత్యంత ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ ప్రదర్శనలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు యర్రం బాల గంగాధర్ తిలక్ పాల్గొన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం దశాబ్దాలుగా భక్త కోటి ఎదురుచూశారని తిలక్ తెలిపారు. భక్తుల చిరకాల స్వప్నం నేడు సాకారమైందని పేర్కొన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణ స్ఫూర్తితో యావత్ భారత్ ఆధ్యాత్మిక చైతన్యాన్ని పొందుత ుందన్నారు. శ్రీరాముని చల్లని దీవెనలు, ఆశీర్వాదాలకు రామ భక్తులందరు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన నిర్వాహకులుగా మిట్టపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి, కోయిల వీరభద్రం, వాసవి, గుండపునేని ఉదయ్ కుమార్, ఉమారాణి, పెనుగొండ ఉమాశంకర్, రాధికా రాణి, అర్చకులు ముదుంబై పవన్ కుమార్, బాలామ్మా, భక్తమండలి సభ్యులు కోదుమూరి శ్రీనివాస్ మూర్తి లక్ష్మీ, కలకోట జగన్ మోహన్ రావు, పుష్పావతి, మిట్టపల్లి సత్యనారాయణ, లక్ష్మీ కుమారి, నాయిని శేషమ్మ, నాంపల్లి సులోచన, కందిబండ నర్సింహారావు దంపతులు, మైలా వరపు భద్రయ్య దంపతులు, తోట రంగారావు, దమయంతి, బిక్కుమళ్ళ శ్రీనివాస్, శ్రీ దేవి, గీత యుగంధర్, వెంకన్న పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలి

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త




ఇందిరమ్మ ఇండ్లు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు అన్నారు. శనివారం నర్సంపేట దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి రావర్తి జగన్నాథం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశిష్ట సేవ రత్న నేషనల్ అవార్డు గ్రహీత దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణలో జరుగుతున్న సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా స్థలము ఉన్న వారికి ఇల్లు నిర్మాణం కోసం అర్హులైన అందరికీ ఇవ్వాలని స్థలం లేని వారికి ప్రభుత్వం స్థలములు ఇప్పించాలని గతంలో ఇండ్లు లేకుండా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్పి జిల్లా నాయకులు వరంగల్ రమేష్, డిబిఆర్పి నియోజకవర్గ ఇన్చార్జ్ రావర్తి జగన్నాథం, నర్సంపేట డిసిఆర్పి మండల ఇన్చార్జి గణిపాక అశోక్, రైతు నాయకులు బాదావత్ శక్రులు, కదిరి వెంకన్న, ఇమ్మడి చందన్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



-జెడ్పి సీఈవో విద్యాలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి సీఈవో విద్యాలత తెలిపారు. శనివారం మోరంపల్లి బంజర్‌లో జరుగుతున్న అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు రశీదును కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోయిన దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు అప్‌డేషన్ పేరుతో మీ సేవా కేంద్రాలకు జనం వెళ్లాల్సిన అవసరం ప్రస్తుతానికి లేదన్నారు. పాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరు ఉన్నంత మాత్రాన ఏమి కాదన్నారు. మీ సేవా కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూళ్ళు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దరఖాస్తులు ఇంటింటికి అధికారులే పంపిణీ చేస్తారన్నారు. ఇంటికో దరఖాస్తు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా కావాల్సి వస్తే పంచాయతీ కార్యదర్శుల వద్ద తీసుకోవాలన్నారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీల కార్యక్రమంలో భాగంగా శనివారం 20 నాగినేని ప్రోలు మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీలలో ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మోరంపల్లి మొత్తం 1407, ఇరవెండి 621, నాగినేనిప్రోలు మొత్తం 1930, మొత్తం(3జీపీస్)-3958 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుమల చారి, ఎంపీడీఓ వివేకరామ్, ఎంపీఓ సునీల్ శర్మ, వ్యవసాయ శాఖ అధికారి ఆర్. శంకర్, సర్పంచ్, సెక్రటరీలు బాలయ్య, బి.భవాని, కిరణ్‌కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షింతలు వితరణ మహోత్సవం




నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వందల సంవత్సరాల పోరాటం తరువాత ఎందరో త్యాగల ఫలితంగా అయోధ్య మందిర నిర్మాణం చేసుకోవడం జరిగింది. జనవరి 22న రామ జన్మభూమి అయిన అయోధ్యరాముని ప్రాణ ప్రతిష్ట జరుగనున్న సందర్భంగా అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి పూజిత అక్షింతలు దేశ వ్యాప్తంగా వితరణంలో భాగంగా నర్సంపేట రామాలయం చేరుకున్న అక్షింతలకు పూజారి నాగరాజు ప్రత్యేక పూజలు చేసి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి నర్సంపేట సంచలన సమితి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల సంచాలన సమితిల వారికి అక్షింతలు వితరణ చేశారు. గ్రామాల వారు రామాలయం నుండి శోభా యాత్రగా బయలుదేరి గ్రామాలకు చేరుకున్నారు. జనవరి 1 నుండి 15 తేదీ వరకు గడప గడపకు అక్షింతలు రామ మందిర చిత్ర పటం మరియు నివేదన పత్రం అందజేయడం జరుగుతుందని ప్రతి గ్రామంలోని భక్తులు అక్షింతలు వితరణ మహోత్సవంలో పాల్గొనాలని అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ నర్సంపేట సంచాలన సమితి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సంచాలన సమితి ప్రముఖులు ఆలయ పూజారి వివిధ హిందూ సంఘాలు మరియు గ్రామాల నుండి వచ్చినటువంటి రామ భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధంగా మహా అన్నదాన కార్యక్రమం

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం యందు శనివారం శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో స్వచ్ఛంధంగా మహాఅన్నదాన కార్యక్రమం చేపడుతూ దాత దాసరి సుదర్శన్ రెడ్డి అరుణ దంపతులు వారి కుటుంబ సభ్యులు దాసరిపల్లి వాస్తవ్యులు మహాఅన్నదానం 50 వేల రూపాయలు ఖర్చుతో ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి గర్భగుడిలో స్వామివారికి నిత్య పూజారి దేవేష్ మిశ్రా నిరాకర సాహుతి వారిచే అభిషేకాలు చేపిస్తూ కుటుంబ సభ్యులు పూజలో పాల్గొన్న స్వామివారి నైవేద్యాన్ని శిరస్సుపై ధరించి మాలదార స్వాములకు భక్తులకు అన్నదానం చేయగా చైర్మన్ మాట్లాడుతూ 23వ మండల పూజ మహోత్సవంలో 45 రోజులు అన్నదానం జరగడం చాలా ఆనందకరం నర్సంపేట అయ్యప్ప దేవాలయానికి 24 సంవత్సరాలు వార్షికోత్సవంలో 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే కుంభాభిషేకంలో ద్వితీయ పుష్కర కుంభాభిసేకంలో మొట్టమొదటిగా సహకరించిన సమస్త భక్తులందరికీ మరియు స్థలదాతలు మహారాజా పోషకులు రాజాపోషకులు పోషకులు దాతలు పుష్పాభిషేక దివ్యపడిపూజ,అన్నదాతలకు మాల ధరించిన భక్తులకి ఆలయ అభివృద్ధిలో చైర్మన్‌గా నా వెంట వెన్నంటూ ఉండి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం శంకరయ్య,భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, పాలకుర్తి శ్రీనివాస్ గుప్తా, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు గుప్తా, ఆకుల ప్రభాకర్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను పరిశీలించిన జెడ్పీసీఈవో విద్యాలత

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 : మణుగూరు మండలంలో శనివారం జెడ్పీసీఈవో విద్యాలత పర్యటించి ప్రజాపాలనను పరిశీలించారు. మండలంలోని దమ్మక్కపేట గ్రామంలో ప్రజాపాలనలో ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆమె పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ధరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, ఏఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# కలహాల కాపురాన్ని తీర్చిదిద్దిన లోక్ అదాలత్

**న్యాయమూర్తుల చొరవతో ఒక్కటైన దంపతులు**

*ప్రభాతవార్త, వరంగల్ :*

కలిసిమెలిసి అన్యోన్యంగా ఉండవలసిన దంపతులు నిత్యకలహాలతో విడిపోయి కోర్టుల చుట్టు, పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్న క్రమంలో శనివారం వరంగల్ జిల్లా కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ వీరిద్దరిని ఒకటి చేసింది. రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన కొంగర ఏకాంబరం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన రజితను 2019 సంవత్సరంలో వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక పాప కూడా ఉంది. జీవనోపాధికోసం వీరిద్దరూ నిజామాబాద్ జిల్లా బోధన్‌లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ



క్రమంలో చిన్నచిన్న విషయాలపై వీరిద్దరి మధ్య గొడవలు జరిగేవి. దీంతో అలిగిన రజిత తల్లి గారింటికి వెళ్లి పోయింది. మధ్యలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పంచాయితీలు నిర్వహించిన ఫలితం లేదు. దీంతో భార్య కోపంతో భర్తపై రాయపర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, భర్త తన భార్య కాపురానికి రావాలని కోరుతూ వరంగల్ జిల్లాలోని సబ్‌కోర్టులో దావా వేశారు. ఈ క్రమ ంలో లోక్ అదాలత్ సందర్భంగా జిలా ప్రధాన న్యాయమూర్తి కెక రాధాదేవి, వరంగల్ సబ్ కోర్టు న్యాయ మూర్తి సాయి కుమార్ దృష్టికి ఈ కేసు వివ రాలు వచ్చాయి, వీరూ చొరవ తీసుకుని భార్యాభర్తలను కౌన్సిలింగ్ చేశారు. పాప జీవితాన్ని దృష్టిలో ఉంచుకుని కలిసి ఉండాలని సూచించారు. అప్పటి వరకు మొండిగా ఉన్న దంపతులు వీరి సలహాతో ఒకటయ్యారు. ఒకటి చేసి తమ కాపురాన్ని తీర్చిదిద్దిన న్యాయ మూర్తులకు ఎప్పటికి రుణపడి ఉంటామని దంపతులు ఏకాంబరం, రజితలు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాది కొంగర పూర్ణచందర్‌కు, కోర్టు సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు.

# కేయూలో 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ముగింపు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

విశ్వ విద్యాలయ చారిత్రక అంశంగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహణ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన సందర్భం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శని వారం సాయంత్రం విశ్వవిద్యాలయ ఆడి టోరి యంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 82వ హిస్టరీ కాంగ్రెస్ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాలొనగని డెలిగేట్స్, చరిత్రకారులు, పరిశోధకులు, విద్యార్థులను ద్దేశించి ప్రసంగించారు. మూడు రోజుల కాంగ్రెస్‌లో ఫలవంతమైన చర్చలు, ప్రసం గాల ద్వారా నూతన విజ్ఞానము, పరస్పర ఆలోచనల మార్పిడిలు చోటుచేసుకున్నాయని, అవి విధానపరంగా, విద్యాపరంగా భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇంతటి గొప్ప కాంగ్రెస్ నిర్వహణ ద్వారా యావత్తు భారతదేశం దృష్టిని కాకతీయ విశ్వవిద్యాలయ ఆకర్షించిందన్నారు. ఈ మూడు రోజుల హిస్టరీ కాంగ్రెస్‌లో మూడు సమాంతర సెషన్‌లు, ఆరు సెక్షనల్ సెషన్‌లు, రెండు ప్రత్యేక లెక్చర్‌లు, ఒక సింపోజియంలలో మొత్తం 1500మందికి దేశవ్యాప్తంగా మలేషియా, సింగపూర్, అమెరికా, ఉజ్బెకిస్తాన్ దేశాల నుంచి పాల్గొన్నారు. వివిధ సెషన్‌లలో 1146కు పైగా పరిశోధన పత్రాలు సమర్పణ జరిగిందని, ఇంతటి పెద్ద అకాడమిక్ ఈవెంట్‌ను తెలంగాణ ప్రజలు ముఖ్యంగా కాకతీయ విశ్వవిద్యాలయం గుర్తుంచు కుంటు ందని, ఇది సమిష్టి విజయం అని, ఈ ప్రతిష్టాత్మక హిస్టరీ కాంగ్రెస్‌ను విజయవంతం కావడంలో సహకరించిన అధ్యాపకులు, పరిశో ధకులు, విద్యార్థులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, పోలీస్‌శాఖ ముఖ్యంగా వరంగల్ సీపీ అంబం కిషోర్ ఝా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడి యాలను అభినందించారు. విశ్వవద్యాలయ చరిత్ర విభాగానికి, దేశ చరిత్ర విభాగాల అకాడమిక్ సంస్థలకు విశిష్ట సేవలు అందించిన విశ్రాంత విశ్వవిద్యాలయ ఆచార్యులు దివంగత ఆచార్య బొబ్బిలి జ్ఞాపకార్థం విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ సెమినార్‌హాల్‌కు ఆచార్య బొబ్బిలి సెమినార్ హాల్‌గా నామకరణం చేశారు. ఈ ముగింపు సమావేశంలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్




ప్రెసిడెంట్ ప్రొ.ఆదిత్య ముఖర్జీ, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ప్రొఫెసర్ ఎస్ ఎ నదీం రేజవి, ప్రొఫెసర్ ఎస్.రేఫీ, ప్రొఫెసర్ మహమ్మద్ జాఫ్రి, ప్రొఫెసర్ ఎస్.శ్రీనాథ్ పాల్గొన్నగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ప్రొఫెసర్ టి.మనోహర్ వందన సమర్పణ చేశారు. అంతకుముందు ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ వేదికపైకి ఆహ్వానించగా, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌లో పాల్గొన్న డెలిగేట్స్ విశ్వవిద్యాలయ ఆతిథ్యం, లోకల్ ట్రాన్స్పోర్ట్, సదస్సుల నిర్వహణ, మొత్తంగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహణను అభినందించారు. అతిథులను శాలువా, జ్ఞాపిక, బొకేతో సన్మానించారు.

# అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీ పథకాలను అందిస్తాం

**- సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం**

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు నిరుపేద లకు వరంలాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలం లోని చాపల బండ, చలపర్తి, గిర్నిబావి, రేకంపల్లి గ్రామంలో శనివారం ప్రజాపాలన, అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరణ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపె ట్టిన గ్యారంటీ పథకాలు లబ్ధిదారునికి అందేలా అధి కారులు, ప్రజాప్రతినిధులు, సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకు రావాల




న్నారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. బడుగు బల హీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవే శపెట్టి అండగా ఉంటుందన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం కష్టపడి కృషి చేస్తామ న్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటా మన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించా లన్నారు. అనంతరం చలపర్తి గ్రామంలో ఆరు గ్యారంటీ పథకాల దరఖా స్తులను నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి పరిశీ లించారు. వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఏడెల్లి రజిత ఉమేశ్వర్‌రెడ్డి, కూస సమత రాజు, ఇమ్మడి యుగేందర్, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏవో దయాకర్, ఎంపిటిసి పిండి కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సూపరిడెంట్ రవికుమార్, ఏపీఎం రాజ్‌కుమార్, ఏఈవో రాజేష్, పంచాయతీ కార్యదర్శులు స్రవంతి, వైనాల రాజు, అశోక్, కావ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పదొవ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

*మహబూబాబాద్‌రూరల్, ప్రభాతవార్త*

పదొవ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు శనివారం తెలిపారు. విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదొవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 18-03-2024 నుండి 02-04-2024 వరకు జరుగనున్నట్లు పెర్కొన్నారు. రాబోయే పరీక్షలకు ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యా యులు విద్యార్థులను ప్రణాళికబద్ధంగా పరీక్షలకు సన్నదం చేయాలని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాదించే విధంగా తర్పీదు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఏసిజీఈ మందుల శ్రీరాములు తదితరులు ఉన్నారు.



## ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



నర్సంపేట మున్సిపాలిటీ 6, 7వ వార్డులలో శనివారం ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వ ప్రజాపాలన-ప్రజల వద్దకే తీసుకొచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. సమాచారాన్ని సేకరించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించాలని అధికారులకు తెలియ జేస్తూ, ప్రజలందరూ అధికారులకు సహకరించాలని తెలియజేశారు. ఈ అవకా శాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సత్యవతిరాథోడ్

*మరిపెడ, డిసెంబర్30, ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన మరిపెడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ, గిరిజన శాఖ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లు ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, బిఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, బాలాజీ, వెంకన్న, కృష్ణ, వస్రాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంతో కష్టపడి చదవాలి

*మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్30, ప్రభాతవార్త*

విద్యార్థులందరు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముడుపుగల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి ఇష్టంతో కష్టపడి చదివానని అదే ఇప్పుడు నన్ను ఈస్థాయిలో నిలబెట్టిందన్నారు. వైద్యవిద్యను పూర్తి చేసుకొని సొంత ప్రాంతంలో వైద్యాన్ని ప్రారంభించి నప్పుడు కొందరు నిరాశపడే విధంగా మాట్లాడారని కాని సొంత ప్రాంత ప్రజలకు అందించిన సేవే నన్ను ఎం.ఎల్.ఏగా నిలబెట్టిందన్నారు. విద్యార్థులకు ఉన్నతస్థాయికి చేరుకొని ఉన్న ఊరికి, చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్లకార్డులు ప్రదర్శించడంతో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ అలివేలు, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచన వెంకటరెడ్డి, ఎంపిటిసి మిట్టకంటి రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌రామయ్య, తండ సందీప్, ఉపాధ్యాయులు వై.యాకయ్య, టి.సునిత, ఇద్దయ్య, సరిత, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల మరమ్మతుల నిర్వహణకు ప్రత్యేక యాప్

**ఆకస్మికంగా వెహికల్ షెడ్ తనిఖీ**
**జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**ప్రతిరోజు వాహనం స్టేటస్ ఆన్‌లైన్‌లో నమోదు చేయండి**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

జిడబ్ల్యుఎంసిలోని వావాహనాల మరమ్మతుల సమర్ధ నిర్వహణకు ప్రత్యేక ఆప్లికేషన్ (యాప్) సిద్ధం చేయనున్నట్టు బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. జిడబ్ల్యుఎసం ఆధ్వ ర్యంలో బాల సముద్రంలో నిర్వహిస్తున్న వాహన మరమ్మతుల కేంద్రాన్ని కమిషనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి వాహన మరమ్మతుల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలు సుకుని వేగవంతంగా మరమ్మతులు చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ షెడ్‌లో విధులు నిర్వహించే వర్క్ ఇన్స్పెక్టర్లు ఉదయం 5 గంటల నుండే షిప్టల వారీగా విధులు నిర్వ



హించేలా చూడాలన్నారు. వాహనాల మర మ్మతులు, పంక్చర్లు వేగవంతం చేయాలని, అదనంగా పంక్చర్‌లు చేసే వారిని నియ మించా లని, వాహనాలకు అధికంగా అవసరం అయ్యే విడి భాగాలు బఫర్‌గా నిల్వ చేసు కోవడానికి షెడ్‌లో గోడౌన్ ఏర్పాటు చేయా లన్నారు. ఆయిల్ మార్పు (ఆయిల్ చేంజ్) జరిగే వాహనాల ముందస్తు సమాచారం డ్రైవర్‌లకు తెలియ జేయాలన్నారు. వాహనాలు మరమ్మతులు కొనసాగే క్రమంలో ఆ డ్రైవర్లును ఇతర వాహనాలు మరమ్మతులు కొనసాగే క్రమంలో ఆ డ్రైవర్‌లను ఇతర వాహనాలకు డ్రైవర్‌లుగా విధులు నిర్వహింప జేయాలని, షెడ్‌లో ఉన్న హైమాస్ట్ లైట్స్ స్థంభాలకు సిసి కెమెరాలు అమర్చడం వల్ల దొంగతనాలకు చెక్ పెట్టవచ్చునన్నారు. వాహనాలు మరమ్మతుల కోసం డేటా బేస్ తయారు చేయాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా వాహనం షెడ్‌లోకి ప్రవేశించగానే ఆన్‌లైన్‌లో నమోదు అయ్యేలా చూడాలని, షెడ్‌లో నిరుపయోగంగా ఉన్న టైర్‌లను బ్యూటిఫికేషన్ కోసం విని యోగించా లని, వాహనాలు ప్రతి నిత్యం రోజువారి ట్రిప్పులు చేసిన వివరాలు విధిగా నమోదు చేయాలని, సిబ్బంది కోసం షెడ్‌లో మరుగు దొడ్ల నిర్మాణానికి ప్రతి పాదించాలని అన్నారు. అనంతరం వాహన ఎంట్రీ నమోదు రిజిస్టర్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్య క్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఇఇ సంజయ్‌కుమార్, ఏఈ సంతోష్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు గోల్కొండ శ్రీను, అనిల్, ఐటి మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఉండదు

**ప్రజాపాలన దరఖాస్తు గందర గోళం వార్త కథనానికి స్పందన**
**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**మంగళవారం నుంచి యధావిధిగా కౌంటర్‌ల కొనసాగింపు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

జిడబ్ల్యుఎంసి పరిధిలో నేడు, రేపు అనగా (ఆదివారం, సోమవారం) ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరించబడవని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆది, సోమ వారాలను సెలవు దినాలుగా ప్రకటించిన దృష్ట్యా రెండు రోజులు (ఆది, సోమవారం)లో బల్దియా వ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తుల పంపిణీ, స్వీకరణ ఉండదని, ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, మంగళవారం రెండో తేదీ నుంచి శనివారం 6వ తేదీ వరకు ప్రతిరోజు రెండు షిఫ్టలలో ప్రజాపాలన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

**వార్త కథనానికి స్పందన**

ప్రజాపాలన దరఖాస్తుల గందరగోళం పై శనివారం వార్త పత్రికలలో వచ్చిన కథనానికి స్పందించిన బల్దియా కమిషనర్ బల్దియా వ్యాప్తంగా అన్ని డివిజన్లలో ఉన్న అన్ని కౌంటర్‌లలో దరఖాస్తు ఫారంలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తులు లేవనే తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దని అన్నారు. జిరాక్స్ తీసిన బ్లాక్ అండ్ వైట్ దరఖాస్తు ఫారంల ద్వారా కూడా అప్లయ్ చేయవచ్చునని తెలిపారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారు సైతం వారి ఆధార్ కార్డు, జిరాక్స్ జతపర్చి దరఖాస్తు చేయవచ్చునని, ఒక కుటుంబం యూనిట్‌గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని కమిషనర్ తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారు పెన్షన్ పొందుతున్న వారు తిరిగి వాటి కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని కమిషనర్ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు

మొదటి పేజి తరువాయి

డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తొలగించేందుకే ప్రజా పాలన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వ తేదీ వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులకు అందజేయవచ్చునని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ఆరు గ్యారంటీ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మేడారం జాతరకు అదనంగా మరో 30 కోట్లు కావాలని ప్రతిపాదన సిద్ధం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 5వ తారీఖు లోపల జీతాలు చెల్లిస్తామని



తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాల ప్రాంగణంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపడుతామని సీతక్క వివరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ, డిఆర్‌డిఓ పీడీ నాగ పద్మజ, డిడబ్ల్యుఓ ప్రేమలత, బండారుపల్లి సర్పంచ్ అక్కల రఘోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఉండదు

**- బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించబడవని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా నేడొక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆది, సోమ, వారాలను ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించిన దృష్టా రెండు రోజులు(ఆది, సోమవారాలలో) బల్దియా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ, స్వీకరణ ఉండదని ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని, మంగళవారం(2 జనవరి) నుండి శనివారం వరకు ప్రతి రోజు రెండు షిఫ్టలలో ప్రజాపాలన కార్యక్రమం యదావిధిగా కొనసాగుతుందని, బల్దియా వ్యాప్తంగా అన్ని డివిజన్లలలో ఉన్న అన్ని కౌంటర్‌లతో దరఖాస్తు ఫారాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తులు లేవనే తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని అన్నారు. జిరాక్స్ తీసిన బ్లాక్ అండ్ వైట్ దరఖాస్తుల ఫారం ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చని తెలిపారు. బల్దియా వ్యాప్తంగా 66వ డివిజన్‌లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఎక్కడైనా దరఖాస్తులు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారు సైతం ఆధార్‌కార్డు, జిరాక్స్ జతపర్చి దరఖాస్తు చేయవచ్చునని, ఒక కుటుంబం యూనిట్‌గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారు, పెన్షన్ పొందుతున్న వారు తిరిగి వాటి కొరకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని కమీషనర్ అన్నారు.

## వరంగల్ వార్త

# ఇంటింటా శ్రీరామ నామము

**శ్రీరామ మందిర్ తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శోభాయాత్ర**
**శ్రీరామ పూజిత అక్షితల వితరణ**
**పాల్గొన్న కార్పొరేటర్ గందె కల్పన నవీన్**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



వరంగల్ నగరంలో శ్రీరామ మందిర్ తీర్ధ క్షేత్ర ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ నేతృత్వంలో పిన్నవారి వీధి, బట్టల బజార్ మీదుగా వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ్‌లలా పూజిత అక్షతల వితరణ కార్యక్రమం జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి ఇంటికి అందించాల్సి ఉంటుందని వేల సంవత్సరాల మనకల నెరవేరబోతున్న శుభ తరుణం. 22 జనవరి 2024న అయోధ్యలో వైభవోపేతంగా జరిగే శ్రీరామ్‌లలా ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ శోభాయాత్రలో ట్రస్ట్ సభ్యులతో పాటు శ్రీరామాంజనేయ భక్తులు, వ్యాపారస్తులు చింతాకుల సునీల్ కుమార్, మార్వాడి సంఘాలు, స్థానిక ప్రజలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.


# గడీల నుండి గ్రామాలకు...

మొదటి పేజి తరువాయి



పారదర్శక ప్రజాపాలన అందిస్తామని నూతనంగా ఎన్నికైన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు బరోసానిస్తుండటం గ్రామాల్లో నివేశన స్థలాలు లేక ఇండ్లు లేక ఎదురుచూస్తున్నటువంటి పేదలకు కొంత ఉపశమనం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని గ్రామాల్లో ప్రజలు చర్చించు కోవడం విశేషం. ఆరు గ్యారంటీల్లో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబంలో నుండి వేరుకా పురంగా జీవనం కొనసాగిస్తున్న నిరుపే దలకు కొత్తవారికి రేషన్ కార్తులు వస్తాయని, వంద యూనిట్ల నుండి 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కలుగుతుందని, 2వేల నుండి 4 వేల వరకు పెన్షన్ వస్తుందని, వికలాంగులకు 6వేలు రైతు బరోసా క్రింద ఎకరాకు 15వేల చొప్పున అందుతుందని, మహిళలకు దీపం పథకం కింద 500లకే గ్యాస్ సిలెండర్ వస్తుందని, మహిళకు చేయూతలతో భాగంగా 50 ఏండ్ల లోపు మహిళలకు 2500 వస్తాయని పేద ప్రజలు, లబ్ధిదారులు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. ఉద్యోగాలు లేక పట్టణాలకు వలుస వెళ్లిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో నిరుద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు సైతం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు తప్పక అమలు చేస్తామని, అదేవిధంగా ెరెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని గ్రామ సభల్లో పాల్గొంటున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు భరోసానిస్తుండటంతో ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు, రేపు రెండు రోజులు ప్రజాపాలనకు సెలవు ప్రకటించడంతో తిరిగి జనవరి 22 నుండి 6 వరకు మళ్లీ ప్రజాపాలనతో దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రకటించారు.

# జనగామ వార్త



# పీఎం విశ్వకర్మయోజన పథకంను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## -మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్




*లింగాలఘణపురం, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*
పీఎం విశ్వకర్మ యోజన పథకంను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ, పీఎం విశ్వకర్మ యోజన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్యగౌడ్ సూచించారు. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలోగల బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుజ్జుల వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో శనివారం పీఎం విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, పీఎం విశ్వకర్మ యోజన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్యగౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రతీ పథకం అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా తెలియని వారిచే చేయించాలని తెలిపారు. దేశంలో కులవృత్తులను అభివృద్ది చేయడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వకర్మ యోజన పథకం తీసుకుని వచ్చారన్నారు. ఈ పథకంను అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అనంతరం దరఖాస్తులను తనకు ఇవ్వాలని తెలిపారు. విశ్వకర్మ యోజన పథకం కింద అర్హులైన వారికి ఎంపికచేసి రూ.2500 ఇచ్చి ఐదురోజుల శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ తరువాత కులవృత్తులకు సంబంధించి రూ.15వేలు మెటీరియల్ అందించడం జరుగుతుందని, అదేవిధంగా రూ.1లక్ష లోను ఇవ్వడం జరుగుతుందని, ఈ రుణంను సమాయనుకూలంగా కడితే తిరిగి రూ.2లక్షల లోను ఇవ్వడం జరుగుతుందని, ఈవిశ్వకర్మ యోజనకింద మొత్తం రూ.3లక్షల లోను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకంను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో జిల్లా బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 3904కేసుల పరిష్కారం

*జనగామ టౌన్, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*




జనగామ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3904కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ప్రారంభించారు. ఈసందర్భంగా లోక్ అదాలత్ నాలుగు బెంచ్‌లను నిర్వహించగా మొదటి బెంచ్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. డి.రవీంద్రశర్మ, మెంబర్‌గా అడ్వకేట్ కె.చంద్రశేఖర్ పాల్గొనగా, రెండవ బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్, మెంబర్‌గా ఎం.సంధ్యారాణి, మూడవ బెంచ్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, మెంబర్‌గా అడ్వకేట్ బి.స్వప్న పాల్గొనగా నాల్గవ బెంచ్‌లో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డి.వెంకట్రాం నర్సయ్యలు పాల్గొని లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా శనివారం చాలా కేసులను పరిష్కరించడం జరిగిందని, అందులో ముఖ్యంగా సివిల్, క్రిమినల్, మోటార్ యాక్సిడెంట్, ఎలక్ట్రికల్ కేసులు,బీఎస్ఎన్ఎల్, ట్రాఫిక్, ఫ్యామిలీ, ప్రి లిటిగేషన్ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. మొత్తం సివిల్ కేసులు 85 పరిష్కరించగా, క్రిమినల్ కేసులో 3640 కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు 179తో కలిసి మొత్తం 3,904కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ కేసులు పరిష్కరించుకున్న కక్షిదారులందరికి, పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియచేశారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

*దేవరుప్పుల, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ప్రతిపక్షంలో కొట్లాడాలని, ప్రజలు బీఆర్ఎస్‌పార్టీపై నమ్మకం కలిగేలా చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలు, లోకల్ బాడీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశం, ఏల సోమసుందర్, కోతి ప్రవీణ్, చింత రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్‌ల పంపిణీ

*రఘునాథపల్లి, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*
రఘునాథపల్లి గ్రామపంచాయతీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో క్రీడానైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు క్రికెట్ కిట్‌తోపాటు వాలీబాల్ కిట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ రాములు, కోఆప్షన్ సభ్యులు లింగారెడ్డి, రాయపరెడ్డి, ఎండి.సుబానాలి, క్రీడాకారులు సింగారం సుజిత్ టీంకు క్రీడాసామాగ్రిని అందచేశారు.

## సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### -కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి

*దేవరుప్పుల, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*



మండలంలోని దేవరుప్పుల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారుల నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి, సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఎంపీడీవో ఉమామహేశ్వరి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కృష్ణమూరినత మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మొట్టమొదటిసారిగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొస్తున్నారని, అర్హులైన అందరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా సమాచారం ఇచ్చి వారు కూడా దరఖాస్తు చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని, అర్హులందరికి కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అందేలా చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మండలనాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలుకుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*దేవరుప్పుల, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*
దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ నాయకులు పద్మ, జనార్దన్ కుటుంబ సభ్యులు కోనేటి, సంపత్, జన్నెపల్లి ఉత్తరమ్మలు గత కొన్ని రోజుల క్రితం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బస్వ మల్లేశం, ఏల సోమసుందర్, చింత రవి, బిళ్ల యాదవరెడ్డి, యాదగిరి, గిరి యాదవ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మండలానికి చేరుకున్న అయోధ్య శ్రీరాముని అక్షింతలు

*తరిగొప్పుల, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*



అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో మండలాలకు చేరుకున్న శ్రీరామచంద్రుడి పూజిత అక్షింతలను స్థానిక శ్రీకృష్ణ గీతామందిరంలో భద్రపరిచారు. శనివారం భక్తులు మండలకేంద్రంలోని వాడవాడల శ్రీరామ నామ జపాన్ని పటిస్తూ అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాలకు అక్షింతల వితరణ ప్రక్రియను చేపట్టారు. అక్షింతలతోపాటు అయోధ్య రామ మందిరం చిత్రపటం, రామ జన్మభూమి విశిష్టతను తెలిపే కరపత్రాలు ఉంటాయని ట్రస్టు మండల బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి సతీష్, తీగల వినేష్, కృష్ణానంద, నరహరి స్వామి, జంగ రవి, చిలువేరు సంపత్, జుంలాల్‌నాయక్, ఆవుల శ్రీనివాస్, బ్బంగి శివకుమార్, ఎర్ర సిద్దులు, ఏడెల్లి శ్రావణ్‌రెడ్డి, జీడిగం భిక్షపతి, నాగబండి శివశంకర్, మాధవరెడ్డి, భాస్కర్, సతీష్, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

*రఘునాథపల్లి, డిసెంబరు 30 (ప్రభాతవార్త) :*
రానున్న పార్లమెంట్‌తోపాటు స్థానిక సంస్థ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలంలోని ఫతేషాపూర్ గ్రామంలో అశ్వారావుపల్లి గ్రామానికిచెందిన గ్రామ రైతు కోఆర్డినేటర్ నిమ్మ కృష్ణారెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్‌నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, తోటకూరి రమేష్, ఎడ్ల భాస్కర్, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**- అమీనాబాద్ ప్రజాపాలనలో ఎమ్మెల్యే దొంతి**

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఎలాంటి వివక్షత లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు అని ఆపై గ్రామాల అభివృద్ధిపై దృష్టిపెట్టాలన్నారు. ప్రజలు సైతం ఐక్యతను చాటుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారంటీ పథకాలను వినియోగించు కోవాలన్నారు. ఎలాంటి తొందర పాటు లేకుండా ప్రజలు క్రమ పద్ధతిలో దరఖాస్తులు అందివ్వాలన్నారు. ఇందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు.

**శివాలయం అభివృద్ధికి కృషి**

గ్రామాభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ సిద్దెన మల్లేష్, ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో శివాలయాన్ని నిర్మించేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. అలాగే రైతులకు అండగా నిలుస్తానన్నారు. స్థానిక అమీన్‌సాగర్ ఊరచెరువు ఊట వల్ల ఆయకట్టు పొలాలు దెబ్బతింటున్నందున చెరువు కట్ట రివిట్మెంట్ చేసి నివారణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

**స్వగ్రామంలో దొంతికి ఘన స్వాగతం**

కాగా ఎమ్మెల్యేగా ఎన్నికైన దొంతి మాధవరెడ్డి తొలిసారిగా స్వగ్రామం అమీనాబాద్‌కు రావడంతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు



గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్ లింగస్వామిల ఆధ్వర్యంలో స్వాగతం ఏర్పాటు చేశారు. బానాసంచా పేల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. అలాగే వేదిక వద్ద ఎమ్మెల్యేను గ్రామస్తులు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, జడ్పిటిసి పత్తినాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిఓ శ్రీధర్‌రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మంగిలాల్, ఎంపిటిసి కదారి సునితసాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థికసాయం

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కలిమి లక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొనసాగుతున్న ప్రజాపాలన

**-నిర్విరామంగా వస్తున్న దరఖాస్తుల వెల్లువ**

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, అభయహస్తం కార్యక్రమం మండలంలోని మూడు చెక్కలపల్లి, రామతీర్థం, కొండాయిల్‌పల్లి గ్రామంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ రాజేష్, ఎంపిడిఓ విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలు నిర్విరామంగా దరఖాస్తులను అధికారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రజాపాలన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా జాయింట్ సెక్రటరిగా స్వామిగౌడ్

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కత్తిస్వామిగౌడ్ ఆర్ఎంపి, పిఎంపిల వెల్ఫేర్ జిల్లా జాయింట్ సెక్రటరిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగు రాజేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షులు తడబోయిన స్వామినాథన్‌లు తెలిపారు. గ్రామీణ వైద్యుల సమావేశంలో స్వామిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ ఐక్యతను చాటుకుంటామన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా జాయింట్ సెక్రటరిగా ఎన్నికైన స్వామిని మండల కమిటీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, పాపయ్యపేట అధ్యక్షులు బుడిగొండ రాజ్‌కుమార్, కందల వెంకటేశ్వర్లు అన్నెబోయిన అనిల్, డివిజన్ కోశాధికారి జన్ను నరేష్, దేవేందర్, సుధాకర్ తదితరులు అభినందించారు.

## జనసేనకు శివకోటి గుడ్‌బై

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటి తన అనుచర వర్గంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు స్వామివివేకానందుని బోధన స్పూర్తితో సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో జనసేనా పార్టీలో చేరానని నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడి పనిచేశానన్నారు. ప్రస్తుత రాజకీయాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో తన అనుచర వర్గంతో ఆ పార్టీని రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి శాసనమండలి డిప్యూటి చైర్మన్ సహకారం

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

బాధిత కుటుంబానికి శాసన మండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ తనవంతు సహకారం అందించారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చీరబోయిన యాకయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ఇట్టి విషయాన్ని డిప్యూటి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. బాధితుడి దీనస్థితికి స్పందించి తనవంతు సహకారం అందిస్తానని గతంలో హామి ఇచ్చారు. ఇచ్చిన హామి మేరకు డాక్టర్ బండ ప్రకాష్ బాధితుడి యాకయ్యకు తక్షణమే రూ.10వేలు ఆర్థిక సహాయం అందించి ఎంజిఎం సూపరిండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సహకారం అందించిన డిప్యూటి చైర్మన్‌కు మేపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, పెండ్యాల కృష్ణ, సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, రాజు, గణేష్, బిక్షపతి, రమేష్, పెద్దవీరస్వామి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట వార్త

## ఎస్సీబాలుర వసతి గృహ ప్రహారి గోడ ధ్వంసం చేసిన దుండగులు

నెక్కొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ప్రహారిని ధ్వంసం చేసి, స్థల ఆక్రమణకు పాల్పడుతున్న దుండగులను వెంటనే గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని నెకొనంకడ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వసతి గృహం పూర్తి శిథిలావస్థకు చేరి, విద్యార్థులకు ఉపయోగకరంగా లేకపోవడంతో గత కొన్నేళ్ల క్రితం మూతపడింది. ఇదే అదునుగా భావించిన చల్లా గోదాం నిర్వాహకులు వసతి గృహ ప్రహారిని ధ్వంసం చేసి, ప్రభుత్వ వసతి గృహ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తూ సుమారు 6గజాల వెడల్పుతో స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తూ సుమారు ఆరు గజాల వెడల్పుతో స్థలాన్ని ఆక్రమించినందున అట్టి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఆస్తులు ధ్వంసం, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు యత్నించిన కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి, కార్యదర్శి డా.ఈదునూరి వెంకటేశ్వర్లు, తాటికాయల యాకయ్య, ఎంఆర్పిఎస్(టిఎస్) నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి వద్దూరి కుమారస్వామి, మండల అధ్యక్షులు తడుగుల జనార్దన్, నాయకులు, కందిక శ్రీనివాస్, మైదం రాజు, అవోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నర్సంపేటకు చెందిన బల్లుకూరి కృష్ణ (గురు ఫోటో స్టూడియో) మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్



సంక్షేమ సంఘం నుండి 60 వేల రూపాయల చెక్కును జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి అందించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, శ్యామ్, బల్‌చందర్, మండ కార్తీక్, సంతోష్, జావిద్, నర్సంపేట మండల ఫోటోగ్రాఫర్‌లు అమరేందర్, సోమేశ్వర్, సురేష్, విశ్వబంధు, వెంకన్న, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఏయస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్జికల్ మాస్కులను పంపిణీ చేశారు.నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా వైరస్ జెయన్ 1 వల్ల ప్రాణభయం లేనప్పటికీ,వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు మాస్కులు ధరించి,సానిటైజర్‌తో చేతులు శుభ్రపరుచుకొంటూ,సామాజిక దూరం పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చే రోగులు తప్పకుండా మాస్కులు ధరించి,జాగ్రత్తలు పాటించాలని ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా సర్జికల్ మాస్కులను అందజేయాలని జిల్లా వైద్యాశాఖ అధికారిని ఈ ప్రకటనలో కోరారు. స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఏయస్ఆర్ సంస్థ సభ్యులు రాము సేవక్, వరికెల నాగరాజులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం ఉండి...!!

**మేడారం ప్రభాతవార్త:**

ఏజెన్సీ గ్రామాలలోని పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇక నుంచి గ్రామాల అభివృద్ధి ప్రగతి బాటలు వేస్తామని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ప్రజాపాలనలో భాగంగా తాడ్వాయి మండలం లావ్వలా గ్రామాన్ని సందర్శించారు. కంకర రాళ్ళు లేసి రోడ్డు అధ్వనంగా ఉండటంతో ఇదేమి రోడ్డని, గిరిజనులు నివసిస్తున్న గిరిజనులు నివసిస్తున్న గ్రామాలకు వెళ్ళే రోడ్లు ఈ విధంగా ఉంటే ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన రోడ్డు నుంచి కాళి నడకన లావ్వలా గ్రామానికి వెళ్లారు. 5 కిలో మీటర్ల దూరం రోడ్డు ఇలానే ఉంది. దీంతో అధికారుల తీరుపై మండిపడ్డారు. అనంతరం సమీపంలోని గొత్తికోయల గూడెం చేరుకున్నారు. వారికి కావల్సిన వినతిపత్రలను మంత్రికి సమర్పించారు. తప్పకుండా తీరుస్తామని తెలిపారు. అక్కడికి సమీపంలో గల మొండెలతోగూడెంను సందర్శించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాలను గొత్తికోయ గిరిజనులు మంత్రికి ఇచ్చారు. ఇక్కడ నెలకొన్న సమస్యలు త్రాగునీరు, ఆరోగ్యం, కరెంటు సమస్య పరిష్కారించాలని కోరారు. అనంతరం కొండపర్తి వెళ్తుండగా మార్గం మధ్యలో జగలంచె వంతెన వద్ద ఆగారు. రోడ్డుపై గుంతలు పడి వాహనలు నడవలేని విధంగా ఉంది. ఈ రోడ్డు ఇలా ఎంత కాలం ఉంటుంది. బాగు చేయమని అధికారులను ఆదేశించారు. సమీపంలోని కొండపర్తి గ్రామాన్ని సందర్శించారు. గిరిజనులు మంత్రి రాకను చూసి పూలమాలలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ.. ఏజెన్సీ పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రధాన రోడ్డు నుంచి కొండపర్తి ఊరిలోకి రోడ్డు నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా అభివృద్ధి కొండపర్తి గ్రామం వెనుకబడి ఉందన్నారు. ఇక్కడ సమస్యలన్ని తమ దృష్టికి తీసుకువచ్చారు. కానుక తప్పకుండా అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు

**కొండపర్తి, లావ్వలా రోడ్డు అధ్వనంగా ఉండటంపై అసంతృప్తి**

**మొండెల తోవు, గొత్తే కోయల సమస్యల పరిష్కరానికి చర్యలు**

**జలగలంచె వంతెన రోడ్డును బాగు చేయండి**

**అడవి బిడ్డలకు ఆసరాగా అధికారులు నిలవాలి**

**అర్హులైన వారందరికీ 6 గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు**

**శిశు సంక్షేమ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**

జరుగుతుందని అన్నార. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీఓ అంకిత్, జిల్లా వైద్య అధికారి ఆల్లెం అప్పయ్య, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, డిఎస్పి రవీందర్, ఓఎస్డి అశోక్, పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ ఓంకారి యాదవ్, వివిధ శాఖల అధికారులు వెంబటి ఉన్నారు.





## మేడారనికి జాతీయ హోదా కల్పించాలి..!!

**భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు, నిధుల కొరత ఉంటుంది**

**ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేస్తేనే జాతర అభివృద్ధి**

**కేంద్ర ప్రభుత్వం ఇందుకు చొరవ చూపాలి**

**కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**మహబూబాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**మేడారం ప్రభాతవార్త:**

ఆసియా ఖడంలోనే అతిపెద్ద కుంభమేళగా పేరుపొందిన మేడారనికి జాతీయ హోదా కల్పించాలని మహబూబాబాద్ ఎంపీ కవిత అన్నారు. శనివారం మేడారన్ని సందర్శించి, దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు తగినట్లుగా సౌకర్యాలను కల్పించుటకు నిధుల కొరత ఉంటుందని, అది లేకుండా చేయాలని అన్నారు. అంతేకాకుండా చాలా జాతరల నుంచి సరిపడా నిధులు లేక సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అందుకోసం ప్రత్యేక ప్యాకేజీని మంజూరు చేస్తేనే జాతర అభివృద్ధి సాధ్యం అన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం చొరవ చూపాలని అన్నారు. ఆరు నెలల క్రితం కేంద్ర మంత్రులు మేడారం వచ్చిన సందర్భంగా జాతీయ హోదాని కల్పిస్తామని, ఇందుకోసం ప్రధాన మంత్రి మోడీని ఒప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దూర ప్రాంతల నుంచి వేలాదిగా




భక్తులు వస్తున్నందున సరైన సౌకర్యాలు లేకా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడితేనే సౌకర్య కల్పన అధికారులు చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కానీ కేంద్రం ప్రత్యేక దృష్టి చూపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం మేడారంపై దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, సీనియర్ నాయులు పసునూరి ధాయకర్ రావు, జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మణ్ బాబు, మండల ప్రెసిడెంట్ మల్లయ్యా, జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి వివిధ మండలాలకు చెందిన నాయకులు, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్యా, పత్తి గోపాల్ రెడ్డి, ఆలేటి ఇంద్ర రెడ్డి, సల్లూరు లక్ష్మణ్, సిద్ధబోయిన వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో తొలిమెట్టును విజయవంతం చేయాలి

**బోధనలో టిఎల్ఎం వినియోగించాలి**

**వర్క్ బుక్స్ విద్యార్థుల చేత రాయించాలి**

**తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల**



**ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

ప్రభుత్వ బడుల్లో చదువును అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని తొలిమెట్టు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ చల్ల షర్మిల తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆమె ప్రభాతవార్తతో శనివారం మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, గణితం పాఠ్యాంశాల్లో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు.

లెసన్ ప్లాన్, పాఠ్య పుస్తకం, వర్క్ బుక్ మూడింటిని అనుసంధానం చేస్తూ ఉపాధ్యాయుడు బోధన చేయాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధన చేసే సమయంలో టిఎల్ఎం తయారు చేసుకొని దాని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులను ఆసక్తిగా పాఠం వింటారని, విజ్ఞానం పెంపొందించుకుంటారని ఆమె అన్నారు. వర్క్ పుస్తకాల్లో వారంతపు పరీక్ష నిర్వహించాలని, ఎప్పటికప్పుడు ట్రాక్‌లో నమోదు చేయాలని షర్మిల తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ తొలిమెట్టును విజయవంతంగా అమలు చేయాలని ఆమె పేర్కొన్నారు.

# ములుగు వార్త

## కాంగ్రేస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి**

**లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ**



**వెంకటాపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు, లక్ష్మీపురం సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,ఏఈఓ జ్యోతిరాణి, ఉపాధ్యాయుడు ఎస్. రమేష్, ఆర్ఐ సిహెచ్. కిరణ్ కుమార్, ఏఎస్ఐ వేణుగోపాల్, జెఎల్ఎం కృష్ణాకర్, ఆశ వర్కర్ రత్నం సుమలత, సిఏ పెరక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడుపు కోత

**పరకాల- ప్రభాతవార్త:**

నవమాసాలు బిడ్డను కడుపులో మోసిన తల్లులను ప్రసవ సమయంలో కడుపు కోత మిగులుతోంది. పరకాలలో సిజెరియన్లు విపరీతంగా పెరిగిపోయినట్టు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. 75 శాతం కత్తెర కాన్పులేనని తేల్చేస్తున్నాయి. పట్టణంలోని కొన్ని ఆస్పత్రుల్లో 98 శాతం కోత ప్రసవాలనే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పరకాలలో సుమారు 30 ప్రయివేటు నర్సింగ్‌హోం ఆసుపత్రులున్నాయి. వీటితో సుమారు 10 ఆసుపత్రుల్లో మాత్రమే ప్రసవాలు జరుగుతున్నాయి. ఆయా ప్రయివేటు ఆస్పత్రుల్లో సుమారు 75 శాతం సిజేరియన్ ప్రసవాలు జరిగాయి. గర్భిణులకు మాయమాటలు చెప్పి ఆర్థిక లబ్ధి కోసమే ప్రయివేటు వైద్యులు ఇలా కోత కాన్పులు చేసేస్తున్నారని విమర్శలొస్తున్నాయి.

**సిజేరియన్లకు కళ్లెం పడేనా...?**

ప్రయివేటు ఆసుపత్రుల్లో సుమారు 90 శాతం సిజేరియన్ కాన్పులు చేస్తున్నారని ఈ- బర్త్ విధానం ద్వారా బహిర్గతమైంది. ప్రయివేటు ఆస్పత్తుల్లో సాధారణ ప్రసవమైతే రూ. 20వేల నుంచి రూ.30వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. శస్త్ర చికిత్సల ద్వారా కాన్పులు జరిగితే రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. శస్త్ర చికిత్స ద్వారా కాన్పు చేస్తే భవిష్యత్‌లో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముంది. తప్పనిసరి అయితే తప్పా శస్త్ర చికిత్స చేయకూడదు. ప్రయివేటు ఆస్పత్తులపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నిఘా కొరవడటంతోనే సిజేరియన్ ప్రసవాలు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిజేరియన్ ప్రసవాలు కట్టడికి వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శుభకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల, డిసెంబర్30 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుడు, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, మండల కాంగ్రేస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, నాయకులతో కలిసి ఆయన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొని తేనేటి విందు స్వీకరించారు. ఈకార్యక్రమంలో నాయకులు హతీరాంనాయక్, కోలాకుమార్, రావూజీనాయక్, అశోక్, పసుపులేటి రామారావు, మోతుక్కూరి విద్యాసాగర్, ఇమ్రాన్, పిల్లలమర్రి వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పగలు ప్రతీకారాలకు వెళ్లకుండా శాంతియుతంగా ఉండాలి

### -జిల్లా ప్రిన్సిపల్ జెడ్జి చంద్రశేఖరప్రసాద్




మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్30,ప్రభాతవార్త

ప్రజలు పగలు, ప్రతీకారాలకు వెళ్లకుండా శాంతయుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జరిగిన లోక్అధాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా భార్యభర్తల గొడవ కేసును రాజీ చేసి ఇద్దరిని కలిపామని అనంతరం అన్నదమ్ముల భూతగాద కేసు, భర్త మెయింటనెన్స్ కేసులను పరిష్కరించి రాజీపడిన కక్షిదారులకు స్వయంగా జిల్లా జెడ్జి పుష్పగుచ్చం అందజేశారు. చిన్నచిన్న కేసులను మానవ సంబందాలను దృష్టిలో పెట్టుకొని పగలు, ప్రతీకారాలు కోపాలకు వెళ్లకుండా మంచి మనసుతో ఆనందంగా సుఖ సంతోషాలతో జీవితాలను గడపాలని తెలిపారు. చిన్న గొడవలతో అనేక కుటుంబాలు రోడ్డున పడినసందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ప్రతీకారాలకు వెళ్లి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన జీవితాన్ని వృధా చేసుకోవద్దని కక్షిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్జెడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, సివిల్జడ్జి మౌనిక, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ వెంకటస్వామి, చిలుకమారి వెంకటేశ్వరుల జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన



కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి బండి వెంకట్రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందకుండా ధరఖాస్తులను సమర్పించాలని ఈ నెల 6వరకు ధరఖాస్తులను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి ఎంపివో రఘుపతి, ఎలక్ట్రికల్ ఏఈ శారధ, ఆర్.ఐ రవికుమార్, సిసి రామారావు, కానిస్టేబుల్ రమేష్, స్థానిక కార్యదర్శి రాము, అంగన్వాడీ టీచర్స్ సూలోచన, జ్యోతి, రాజేశ్వరి, ఏఎన్ఎం సక్సేనా, కీర్తన, ఆశా వర్కర్లు వెంకటలక్ష్మి, తిరుపతమ్మ, కార్యదర్శులు నవీన్, ప్రభాకర్రెడ్డి, మనోజ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 54 ఆవిర్భావ వేడుకలు



కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త

మండలకేంద్రంలో శనివారం భారత విద్యార్ధి ఫెడరేషన్ 54వ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతిబసు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందని ఎవరి ప్రలోభాలకు లొంగలేదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే చెల్లించాలి



మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త

గీత కార్మికుల పెండింగ్ ఎక్స్గ్రేషియాను వెంటనే చెల్లించాలని మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్గౌడ్ కోరారు. శనివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు నెలల నుండి ప్రమాధవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి చనిపోయిన, గాయపడిన గీత కార్మికులకు ఎక్స్గ్రేషియా చెల్లించలేదన్నారు. గీత కార్మికులకు సెఫ్టి మోకులు ఇస్తామని వాగ్దానాలు చేసి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికులకు ఎక్స్గ్రేషియా చెల్లించి, సేఫ్టి మోకులు అందజేయాలన్నారు. గీత కార్మికులకు 5ఎకరాలు కేటాయించి ఈత, తాటి వనాలను పెంచాలన్నారు. గీత కార్పోరేషన్కు రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగే భద్రసేనగౌడ్, గడ్డం సమ్మయ్యగౌడ్, మద్యల శ్రీనివాస్, అధికార ప్రతినిధి లింగాల వీరభద్రంగౌడ్, మహేష్గౌడ్, శేఖర్గౌడ్, గిరగని రమేష్గౌడ్, గడగని వేణుగౌడ్, శ్రీనివాస్గౌడ్, తండా అనిల్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై దీపికను కలిసిన లకావత్ పద్మ

మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త



మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఇటీవల బదిలీపై రూరల్ ఎస్సైగా దీపిక బాధ్యతలు స్వీకరించడంతో శనివారం కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో మహిళలపై జరుగున్న దాడులపై నిఘా పెంచి వారికి సరైన భద్రత కల్పిస్తూ అండగా ఉండాలని పద్మ కోరారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజా పాలనను ప్రతిష్టాత్మకంగానిర్వహించాలి



మరిపెడ,డిసెంబర్30,ప్రభాతవార్త

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి అర్హులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ సన్యాసయ్య అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డుల్లో మూడవరోజు ముమ్మరంగా కొనసాగుతున్న ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణను క్షేత్రస్థాయిలో కమిషనర్ రాజుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ధరఖాస్తుల సమర్పణ కొరకు వచ్చే ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. ధరఖాస్తు ఫారాలను జీరాక్స్ సెంటర్ వారు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా అందరి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఆర్.ఐ మురళీకృష్ణ, మిషన్భగీరథ, మెప్మా, ఆరోగ్యశాఖ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంనాయక్కు నివాళులు



కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త

మండలంలోని లింగతండా గ్రామానికి చెందిన జర్పుల సీతారాంనాయక్ ఇటీవల మరణించగా శనివారం సిపియం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధైర్యపడొద్దని ఎల్లప్పుడూ సిపియం అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో ఆమెడ నాగయ్య, సిపిఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య, కార్యవర్గ సభ్యులు నల్లపు సుధాకర్, గంధసిరి శ్రీనివాస్, మాలోతు కిషన్నాయక్, కట్ల కృష్ణ, బానోత్ సీతారాంనాయక్, జర్పుల హరి, బోడ బాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కురవి, డిసెంబర్30,ప్రభాతవార్త



మండలకేంద్రంలో శనివారం ఎక్కోటి వెంకటరెడ్డి అనారోగ్యంతో మరణించగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ కుమార్ నాయకులతో కలసి పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎర్ర నాగేశ్వర్రావు, ఎస్ఎంసి చైర్మన్ మిరియాల లక్ష్మయ్య, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, నాయకులు పుల్లారెడ్డి, కృష్ణయ్య, వీరయ్య తదితరులు ఉన్నారు.

# పినిరెడ్డిగూడెంలో రేషన్షాపు మంజూరు చేయాలి

గార్ల, డిసెంబర్30 ప్రభాతవార్త:

మండల పరిధి పినిరెడ్డిగూఎం గ్రామంలో రేషన్షాపును మంజూరు చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని శుభకార్యక్రమంలో పాల్గొని అనంతరం పినిరెడ్డిగూడెం గ్రామానికి వచ్చిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను గ్రామస్తులు, ప్రముఖులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, నాయకులు కలిసి గ్రామంలో రేషన్షాపును మంజూరు చేయుటకు కృషి చేయాలని కోరుతు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గ్రామంలో 400కుటుంబాలు నివసిస్తున్నాయని, ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం కోరకు 2కీ.మి దూరంలోని గోపాలపురం గ్రామానికి వెళ్ళాల్సి వస్తుందని, ముసలి, నడవలేని వారు ప్రతినెల నడుచుకుంటు వెళ్ళి అచ్చటి నుండి బియ్యాన్ని మోయలేక నానా అవస్థలు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. రేషన్ కొరకు గ్రామప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి విన్నవించి గ్రామంలో రేషన్షాపు మంజూరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు, నాయకులు ఇందుర్తి వెంకటరెడ్డి, మల్లేష్,



సైదయ్య, కొండయ్య, మంగిలాల్, కొండయ్య, నాగేశ్వరావు, ఎల్లయ్య, వీరేష్, వెంకటరమణ, ప్రసాద్, కరుణాకర్రెడ్డి, తదితరులున్నారు.

# తల్లితండ్రుల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలి : సిఐ

తొర్రూరు,డిసెంబర్ 30,ప్రభాతవార్త




విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని తల్లిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని సీఐ సత్యనారాయణ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హై స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ నేలకుర్తి మధుకర్ రెడ్డి ఆధ్వర ్యంలో కల్చరల్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఎన్నో ఒడిదుడుకలు ఎదుర్కొంటున్నారని,వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఆత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఇదగాలని కోరారు.తలిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలని పేర్కొన్నారు. చదువుకుంటున్న పాఠశాలకు,పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.ఏ పనికైనా ప్రణాళిక ముఖ్యమని, సిలబస్‌ను, సబ్జెక్టును విభజించుకొని ఆ మేరకు సాధన చేయాలన్నారు.తద్వారా వార్షిక పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు.విద్యార్థులు ఈ వయసులో బద్ధకం దరిచేరనీయవద్దని,పారే నదిలా నిత్య చైతన్య శీలిలా విద్యార్థి ఉండాలన్నారు.విద్యార్థులకు చదువతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు అవసరమని తెలిపారు.ఆర్యభట్ట పాఠశాల నిర్వాహకులు విద్యార్థులను అన్ని రంగాల్ల ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా భహుమతులు అందజేశారు.ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు దూలం శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

బచ్చన్నపేట, డిసెంబరు 30 ప్రభాతవార్త :

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్ధారెడ్డి కోరారు. శనివారం ఆయన బచ్చన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు. గతంలో కొమ్మూరి చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా జరిగిందేమీ లేదన్నారు. విద్యార్థులకోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానంచేశాని, తన సొంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటుకోసం ప్లానింగ్ చేయించారని తెలిపారు. స్థానికుడు అయిన కొమ్మూరికి టికెట్ ఇవ్వాలని, స్థానికుడి వల్లనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

## పూర్వ విద్యార్థులు ప్రింటర్,స్కానర్ బహుకరణ

నెల్లికుదురు, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991..92 విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యనభ్యసించిన బ్యాచ్ విద్యార్థులు ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మెళనం నిర్వహించుకున్న విషయం విదితమే.కాగ పూర్వ విద్యార్థుల సమ్మెళనంలో తమకు విద్యాబుద్దులు నెర్పిన పాఠశాలకు తమవంతుగా అభివృద్దిలో సహాకరించాలని తలచిన 24సంవత్సరాల క్రితం పూర్వ విద్యార్దులు పాఠశాలకు ప్రింటర్,స్కానర్ బహుకరించే విదంగా ప్రకటించిన క్రమంలో శనివారం పూర్వ విద్యార్థుల ప్రతినిధులుగా కొంతమంది పాఠశాల ఎచ్‌ఎం జీవన్‌కు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుగా ప్రతినిధులుగా పెరుమాండ్ల యాదగిరి,అశోద బాస్కర్,సింగంశెట్టి వెంకన్న,అండెం క్రిష్ణ,యాకుబ్,మామిడాల లోకేష్,మధూకర్,శంకర్‌లతోపాటు పాఠశాల అద్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందచేస్తాం

రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త :

ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషిచేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలంలోని ఫత్తేషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలనను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించి విజయవంతం చేసే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, సర్పంచ్ ఎండి.హయత్‌అలీ, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఎచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడిమెటీరియల్

నెల్లికుదురు,డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్(ఎస్‌ఎఫ్‌ఎచ్‌సి) ఆధ్వర్యంలో వివిధ పోటీపరీక్షల్లో విద్యార్థులను సంసిద్ధులను చేయుటకుగాను ఉపయోగపడే స్టడిమెటీరియల్‌ను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ....విద్యార్థులు కృషి,పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహాన్,ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని సూచన మేరకు పరీక్షల పుస్తకాలు 9,10వ తరగతి విద్యార్థులతోపాటు ఇంటర్మీడియేట్ అనంతరం పాలిటెక్నిక్ పరీక్షల రాయబోతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్తాయన్నారు.విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ,పౌండేషన్ డైరెక్టర్ నరేష్,ఎన్ఐటి దుర్గాపూర్ పూర్వ విద్యార్థి,మోడల్‌స్కూల్ ఉపాద్యాయులు కరుణాకర్,శేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు

పాలకుర్తి, డిసెంబరు 30 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన అభయహస్తం ఆరుగ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహణ ప్రారంభోత్సవంలో మండల స్పెషల్ ఆఫీసర్ డీఆర్‌డీఓ పీడీ మొగులప్ప పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు ప్రజలు ఆకర్షితులై దరఖాస్తులు అందించేందుకు ఉత్సాహం చూపుతున్నారని, అధికారుల ముందుచూపుతో చేసిన ఏర్పాట్ల వల్ల వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, ఎంపీటీసీ సరోజన, పురుషోత్తం, పుష్పనీలా, వార్డుసభ్యులు, హనుమంతరావు, ఎలేంద్ర, బెల్లి అనిత, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,డిసెంబర్ 30,ప్రభాతవార్త,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని హరిపిరాల,సోమారపుకుంట,గోపల గిరి గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పి సిఓ రమాదేవి,స్థానిక తహసిల్దార్ వినోద్ కుమార్ తో కలిసి ఎంపీపీ,జెడ్పిటీసీలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో మహాలక్ష్మి,గృహలక్ష్మి,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.పేదలకు వరం అభయహస్తం పథకాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు.ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వలేక పోయిన వారు జనవరి 6వ తేదీ తర్వాత తహసిల్ధార్ కార్యాలయాల్లో అందజేసి రశీదులు పొందాలన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలా మహిళలకు రూ.2500,అదేవిధంగా గ్యాస్ సిలింబర్‌ను రూ.500కు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు.రైతు భరోసా పథకం ద్వారా రైతులు,కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు అందించనున్నట్లు వివరించారు.గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి నెలా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత చేయూత పథకం ద్వారా వృద్ధులకు నెలకు రూ.4వేల పింఛన,దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె అంకూస్,ఆయా గ్రామాల సర్పంచులు రావుల మమతారెడ్డి,బానోత్ యాకమ్మ కిషన్ నాయక్,శ్రీనివాసరావు,చర్లపాలెం ఎంపీటీసీ ధర్మారపు కిరణ్,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి గ్రామ కార్యదర్శులు దేవయ్య, రాజు,ఐకెపి సీసీ వెంకటయ్య,స్థానికులు కొండ వెంకన్న,బానోతు రాజ్ కుమార్,వెంకన్న,వివిధ శాఖల సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా పెండింగ్ ఈ చలాన్లు చెల్లించి డబ్బు ఆదాచేసుకోండి

తరిగొప్పుల, డిసెంబరు 30 ప్రభాతవార్త :



వాహన దారులు గడువు లోగా పెండింగ్‌లో ఉన్న ఈ చలాన్లు చెల్లించి డబ్బు ఆదా చేసుకోవాలని వరంగల్ సీపీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్ వాహనదా రులను సూచించారు. ఈ చలాన్ పెండింగ్‌లో ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించ డంతో ఈ రాయితీ ప్రజల్లో అవగాహన తీసుకరావడం కోసం ఎస్ఐ మాట్లాడుతూ చలాన్ పెండింగ్‌లో ఉన్న వాహనదారులు ప్రభుత్వం ప్రకటించిన రాయితీని వినియోగించుకుని పెద్దమొత్తంలో డబ్బు ఆదా చేసుకోవాలని, ద్విచక్రవాహనం, ఆటోవాహనాలకు 80శాతం రాయితీ ఇస్తుండగా, కార్లు, భారీ వాహనాలపై అరవైశాతం ఆర్‌టీసీ బస్సులకు 90శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలియచేశారు. ఈ రాయితీలను వచ్చే నెల జనవరి పదవ తేదీ లోపు మీసేవ కేంద్రం ద్వారా గానీ పేటీయం, టీఎస్ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు.

# ఆరోగ్యశ్రీ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులన్నింటికీ చికిత్స

**ఆరు గ్యారంటీలకు ధరఖాస్తులు**

**నిరంతర ప్రక్రియ**

**మానుకోట ఎమ్మెల్యే**

**మురళీనాయక్**



*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృత పరచడమే కాకుండా ఆర్థికసహాయ మొత్తాన్ని కూడా పెంచిందని, నిరుపేదలకు ఈ అవకాశం ఒక వరమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బొద్దుగొండ, లక్ష్మీపురం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ ప్రభుత్వం ఆనాడు నిరుపేదలకు కార్పోరేట్‌స్థాయి వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని మరింత మెరుగుపరచే లక్ష్యంతో ఇప్పటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ పథకం ద్వారా అందించే మొత్తాన్ని ఏకంగా రూ.10 లక్షలకు పెంచిందని, దీని ద్వారా కార్పోరేట్ ఆసుపత్రుల్లో నిరుపేదలు 162 రకాల ధీర్ఘకాలిక జబ్బులకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేసే వాగ్దానానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల కోసం ఏర్పడిన ఈ ప్రభుత్వం ప్రజలు నేరుగా తమ సమస్యల గురించి అడగొచ్చని, ఎలాంటి మొహమాటాలు, భయాలు అవసరం లేదన్నారు. ఆరు పథకాల అమలుకు శ్రీకారం చుట్టేందుకు చేపట్టిన చర్యలలో భాగంగానే అధికార యంత్రాంగమంతా నేడు గ్రామాలలో ఉందని, ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించే గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు తమ ధరఖాస్తులను అందజేయాలని, ధరఖాస్తు పత్రాలలో వివరాలు పొందు పరచే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి తప్పులు, పొరపాట్లు దొర్లకుండా వివరాలు పొందుపరిస్తేనే ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందే అవకాశం ఉంటుందన్నారు. ధరఖాస్తుల సేకరణ ప్రక్రియ అనేది నిరంతం కొనసాగుతుందని, ప్రస్తుతం అధికారయంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి ధరఖాస్తులు స్వీకరిస్తున్నదని, జనవరి 6 వరకు కొనసాగే ఈ ప్రక్రియ తర్వాత కూడా ప్రజలు తమ సమస్యలపై, సంక్షేమ పథకాల లబ్ధికై ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులకు లేదంటే తహసిల్దార్, ఎంపిడిఓలకు కూడా ధరఖాస్తులు అందజేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈ రెండు గ్రామాలలో ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు ముక్కా లక్ష్మణ్‌రావు, అజ్మీర లింగ్యాలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అంగన్వాడీ టీచర్లు, వైద్యఆరోగ్య సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ గ్రామసభల్లో ఎంపిటిసి సభ్యుడు వేం వాసుదేవరెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సూర్యనారాయణ, ఎటిడిఓ సత్యవతి, ఎంపిడిఓ రోజారాణి, మండల వ్యవసాయాధికారి రాకేష్, ఎంపిఓ చంద్రమోహన్‌లు పాల్గొనగా సిఐ ఫణిధర్, ఎస్ఐ ప్రవల్లికలు పోలీసు బందోబస్తు పర్యవేక్షించారు.




## మూడు రోజుల్లో 3500 ధరఖాస్తులు

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



ప్రజా పాలన మూడవరోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరు గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని బొద్దుగొండ, ఎర్రకుంటతండా, నాయకపల్లి, ఏపూరు, లైన్‌తండా, లక్ష్మీపురం గ్రామాలలో శనివారం ఈ గ్రామ సభలు నిర్వహించగా రెండు గ్రామాల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొన్నారు. కాగా మూడవరోజు ఆరు గ్రామాల నుండి 1375 ధరఖాస్తులు అందినట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ఇందులో 294 సాధారణ సమస్యల ధరఖాస్తులు ఉండగా మిగిలినవి ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించినవని తెలిపారు. మూడు రోజుల ప్రజాపాలన గ్రామ సభల ద్వారా శనివారం వరకు 18 గ్రామాల నుండి మొత్తం 3562 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. కాగా శుక్రవారం నాటి గ్రామసభలు తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, మండల వ్యవసాయాధికారి రాకేష్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు గ్రామసభల్లో పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇవ్వాలి

*కేసముద్రం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్నబియ్యం అందించాలని ఎంసిపిఐయు జిల్లా ఇంచార్జి గోనె కుమారస్వామి డిమాండ్ చేసారు. కేసముద్రంలో శనివారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల అభివృద్ధి మా ధ్యేయం అని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ధనవంతులు తినే సన్న బియ్యాన్నే పేదలకు కూడా అందించాలన్నారు. ఇప్పుడు రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న దొడ్డు బియ్యం తినలేక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన అభయహస్తం పెన్షన్ల పథకాన్ని ఈ ప్రభుత్వం పునరుద్ధరించి మహిళలకు అభయహస్తం పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జాటోతు బిచ్చానాయక్, మాధవాచారి, డి రమేష్ పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

*గంగారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రాము, ఎంపిడిఓ అపర్ణలు కోరారు. మండలంలోని కోమట్లగూడెం, మడగూడెం గ్రామాలలో శనివారం మూడవ రోజు ప్రజాపాలన గ్రామసభలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమం కింద ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు తగిన విధంగా ధరఖాస్తు పత్రాలను గ్రామసభల్లో ఏర్పాటు చేస్తున్న కౌంటర్లలో అందజేయాలని కోరారు. ఆది, సోమవారాలు సెలవుల కారణంగా నాల్గవరోజు ప్రజాపాలన గ్రామసభలు జనవరి 2న జరుగుతాయని, ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఆదరణ లేక మూత పడ్డ వాటర్ ప్లాంట్

**నిర్వహణ భారమే కారణం..?**

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



గ్రామ ప్రజలందరికీ శుద్ధి చేసిన మంచినీటిని అందించాలనే సదుద్దేశ్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రజల ఆదరణ లేక మూతపడిన పరిస్థితి మండలంలోని అయోధ్యపురం గ్రామంలో చోటు చేసుకుంది. దాదాపు 15 రోజులుగా ఈ ప్లాంటు ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ప్లాంట్‌కు ప్రత్యేకంగా విద్యుత్ సౌకర్యం లేని కారణంగా వేరే కనక్షన్ ద్వారా ప్లాంట్ రన్ చేయొద్దని విద్యుత్‌శాఖ వారు అభ్యంతరం చెప్పడంతో ప్లాంటు నిర్వహణ నిలిచిపోయినట్లు తెలుస్తున్నది. బాల వికాస వారి సహకారంతో నీటిశుద్ధీకరణ పథకం క్రింద గంటకు 500 లీటర్ల సామర్థ్యంతో పని చేసే వాటర్‌ప్లాంటును గ్రామంలోని స్వర్ణభారతి గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసారు. గ్రామైక్యసంఘానికి చెందిన భవన సముదాయ ప్రాంగణంలోనే ప్రత్యేకంగా ఒక షెడ్డు నిర్మించి ఈ వాటర్‌ప్లాంటును అందులో ఏర్పాటు చేసారు. తొలిరోజుల్లో వాటర్‌ప్లాంట్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నప్పటికీ క్రమంగా ఈ ప్లాంటు ద్వారా నీటి వాడకం తగ్గిపోయినట్లు తెలిసింది. దీంతో నిర్వహణ భారం పెరిగి నిర్వాహకులు ఇబ్బంది పడ్డట్లు తెలస్తున్నది. ఇదో కారణమైతే వాటర్‌ప్లాంటు రన్నింగ్‌కు తాత్కాలికంగా విఓ భవనానికి చెందిన విద్యుత్ మీటరు నుండే విద్యుత్ సరఫరా వాడకం చేస్తున్న క్రమంలో ప్లాంటుకు ప్రత్యేకంగా మీటర్ ఏర్పాటు చేసుకోవాలని అభ్యంతరం వ్యక్తం చేసిన విద్యుత్ అధికారులు 15 రోజుల క్రితం వాడకంలో ఉన్న విద్యుత్ కనెక్షన్‌ను కట్ చేసినట్లు తెలిసింది. దీంతో ప్లాంటు మూతపడిపోయినట్లు తెలిసింది. కొత్తగా మీటరు ఏర్పాటు చేసుకొని ప్లాంటు నిర్వహణను పునరుద్ధరించే దిశంగా గ్రామైక్యసంఘం ఆసక్తి చూపకపోవడం లేదని తెలస్తున్నది. గ్రామస్తులు పూర్తి స్థాయిలో ఈ ప్లాంట్ నీటిని వినియోగించని పరిస్థితి కారణంగా ఆశించిన ఆదాయం సమకూరక ప్లాంటు నిర్వహణ ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలోనే విఓ పాలకవర్గం ఆలోచనలో పడ్డట్టు తెలుస్తున్నది. బయటి ప్రాంతాల నుండి వాహనాలలో మినరల్ వాటర్‌ను తెచ్చి రూ.15లకు విక్రయించినా తీసుకుంటున్న గ్రామస్తులు విఓ ప్రాంగణంలోని ప్లాంటు వద్ద రూ.5 చెల్లించి తీసుకుపోలేని పరిస్థితి నెలకొందని విఓ సభ్యులు వాపోతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ప్లాంటును తిరిగి ప్రారంభించడానికి అవసరమైన చర్యలు చేపడతామని గ్రామ విఓఎ శారద తెలిపారు. నిత్యం గూడూరు నుండి తెచ్చిన మినరల్ వాటర్‌ను ఇక్కడ విక్రయిస్తుండడం వల్ల తమ ప్లాంటు నీటి వినియోగం తగ్గిపోయిందని అన్నారు. ఈ ప్లాంటు వాటర్ కూడా ట్రాలీ వాహనాల ద్వారా సరఫరా చేయాలని కోరుతున్న క్రమంలో నీటి క్యాన్లు వాడకం లేక నిర్వహణ భారం పెరుగుతున్నదని, అందువల్ల ప్లాంటును తిరిగి ప్రారంభించి ఎవరికైనా లీజ్‌కు ఇవ్వాలనే అలోచనలో ఉన్నట్లు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుక ప్రశాంతంగా జరుపుకోవాలి

*గంగారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

నూతన సంవత్సర వేడుకలను గంగారం మండలంలోని గ్రామాలలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ దిలీప్ కోరారు. 2023కు వీడ్కోలు పలుకుతూ ఈనెల 31న ప్రజలు జరుపుకునే వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలన్నారు. ఇందు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్త్ డైరెక్టర్‌ను కలిసిన నరేష్‌నాయక్

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ రవీందర్‌నాయక్‌ను గిరిజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య నరేష్‌నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర హెల్త్ డైరెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో రవీందర్‌నాయక్‌ను కలిసిన నరేష్‌నాయక్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# ప్రజా పాలన ప్రతి దరఖాస్తును స్వీకరించండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పలు దరఖాస్తు స్వీకరణ కేంద్రాల సందర్శన

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 20వ డివిజన్ కాశిబుగ్గలో గల బిఎన్.రావు కమ్యూనిటీ హాల్, 21 డివిజన్ లోతుకుంటలోని కమ్యూనిటీ హాల్‌లో కొన సాగుతున్న దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధంగా నిర్వ హించుటకు తగు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం కోసం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. అభయ హస్తం 6 గ్యారంటీలతో పాటుగా వివిధ సాధారణ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యా దులను కూడా స్వీకరించి నమోదు చేసు కోవాలని, ప్రతి కేంద్రంలో దర ఖాస్తుల పంపిణీలో కొరత లేకుండా చూసు కోవడంతో పాటు బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ దరఖాస్తుల ద్వారా సమ ర్పించే వాటిని కూడా స్వీక రించాలని, దర ఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు ఎదురయ్యే అను మానాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొహ మ్మద్ ఫుర్ఖాన్, వరంగల్ (తూర్పు) నియో జకవర్గ నోడల్ అధికారి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్‌డిఓ వాసుచంద్ర, జిఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, బయాలజిస్టు మాధవరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వార్డు నోడల్ అధికారి సుష్మ, టిపిఓ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును స్వీకరించండి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధికారులను సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 20వ డివిజన్ కాశిబుగ్గలో గల బిఎల్‌రావు కమ్యూనిటీ హాల్, 21 డివిజన్‌లోతుకుంటలోని కమ్యూనిటీ హాల్‌యందు కొనసాగుతున్న దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం, దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతున్నదని, అభయహస్తం ఆరు గ్యారంటీలతో పాటుగా వివిధ సాధారణ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యాదులను స్వీక రించి నమోదు చేసు కోవాలని, ప్రతి కేంద్రంలో దరఖాస్తుల పంపణిలో కొరత లేకుండా చూసుకోవడంతో పాటు బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్, దరఖాస్తు ద్వారా సమర్పించే వాటిని కూడా స్వీకరించాలని, దరఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు ఎదురయ్యే అవ మానాలు నివృత్తి చేయాలని ఈ సంద ర్భంగా కలెక్టర్ తెలపారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ మహ్మద్ ఫుర్ఖాన్, వరంగల్ తూర్పు నియోజకవర్గ నోడల్ అధికారి, డిప్యూటి కమీషనర్ కృష్ణా రెడ్డి, ఆర్‌డీవో వాసుచంద్ర, జీయం ఇంర్ట్రీస్ నరసింహ మూర్తి, బయలజిస్ట్ మాధవరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, నోడల్ అధికారి సుష్మా, టిపివో బషీర్, శానిటరి, ఇన్స్పెక్టర్ దరమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మల జాతరకు నేషనల్ ఫెస్టివల్ స్టేటస్ ఇవ్వాలి

## - ఎమ్మెల్సీ కవిత

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



మన జిల్లాలో సమ్మక్క-సారలమ్మల జాతర ఉండటం మన అదృష్టమని ఇలాంటి జాతరకి నేషనల్ ఫెస్టివల్ స్టేటస్ ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సమ్మక్క- సారలమ్మల దర్శనానికి వచ్చిన సందర్భంగా బాలసముద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మన జిల్లాలో ఇలాంటి జాతర ఉండటం మన అదృష్టమని ఇలాంటి జాతరకి నేషనల్ ఫెస్టివల్ స్టేటస్ ఇవ్వాలని చాలా రోజుల నుంచి కేంద్ర ప్రభుత్వంను కోరారు. కానీ ఇంకా కేంద్రం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ప్రజలందరు కలిసి సమ్మక్క సారలమ్మల జాతరకు నేషనల్ ఫెస్టివల్ స్టేటస్ ఇచ్చేదాక పోరాటం చేయాలన్నారు. వరంగల్ నుండి బిజెపి పార్టీ నాయకులకి, నరేంద్రమోడీకి తెలియజేయడం జరుగుతుందని సమ్మక్క సారలమ్మల జాతరికి స్టేట్స్ ఇవ్వాలి అన్నారు. ట్రైబల్ యూనియన్ బిల్‌పాస్ కావడం సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15వేల కోట్లు మంజూరి చేయాల న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే మేడారం జాతరకు 100 కోట్లు ఇచాచము. బస్ ఫ్రీ అయినప్పటి నుండి ప్రజలు చలా ఇబ్బందులు ఎర్కొంటున్నారన్నారు. భారతదేశంలో అతిపెద్ద గిరిజన జాతరైన సమ్మక్క సారక్క దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పురుషులకి ప్రత్యేక బస్సులు, స్త్రీలకు ఇబ్బంది కలగకుండా బస్సుల సంఖ్యను పెంచే ఆలోచన చేయాలన్నారు. ప్రజలు మీ మీద పెట్టిన బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వ హించా లన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం

## -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలో మూడవరోజు ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్, జనగామ పట్టణంలోని 3వ వార్డు బాలాజీనగర్, పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, జనగామ జిల్లా శామీర్‌పేట, జనగామ పట్టణంలోని 1, 3,12 వార్డులలోని దరఖాస్తు కేంద్రాలు, పాలకుర్తి నియోజక వర్గంలో జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో రెవెన్యూ డివిజ నల్ అధికారి రామ్మూర్తి, తదితర ప్రజా పాలన ప్రత్యేక అధికారులు వారికి కేటా యించిన ప్రదేశాలలో ప్రజాపాలన కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లా డుతూ జిల్లాలో మూడవ రోజు ప్రజాపాలన కార్య క్రమం విజయవంతంగా కొనసాగు తుందని, ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు, తాగునీరు, హెల్ప్‌డెస్క్‌లు, క్యూ లైన్‌లు, బారికేడ్లు, కుర్చీలు, టెంట్లు సమ కూర్చినట్లు తెలిపారు. దరఖాస్తుకేంద్రాలలో చివరి దరఖాస్తు తీసుకునే వరకు కేంద్రాలలో సిబ్బంది ఉంటారని తెలిపారు. అదేవిధంగా ప్రజాపాలన నిర్వహణపై కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతీరోజు ఉదయం సాయంత్రం సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నివేదిక అందజేయాలి

## ఎన్నికల వ్యయ పరిశీలకుడు అమిత్ ప్రతాప్ సింగ్

*ప్రభాతవార్త, వరంగల్ :*

అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలలో పోటీ చేసిన అభ్యర్థుల తుది ఖర్చుల నివేదికలను ఎన్నికల వ్యయ పరిశీలకుడు అమిత్ ప్రతాప్‌సింగ్ శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు విడుదల తర్వాత రోజు నుంచి 30 రోజులలోగా అనగా జనవరి 4వ తేదీలోగా అభ్యర్థులు తుది ఖర్చుల వివరాలను అప్పగించాలని తెలిపారు. ఒకవేళ అప్పగించని యెడల ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 10(ఏ) ప్రకారం అభ్యర్థులకు తదిపరి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించిన 15 మంది అభ్యర్థులు, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గానికి సంబంధించి 26 మంది అభ్యర్థులు, వర్ధన్నపేట నియోజవర్గానికి సంబంధించి 14 మంది అభ్యర్థులు మొత్తం 58 మంది అభ్యర్థులు సమర్పించారని చెప్పారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు ఇంక సమర్పించలేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సహాయ సహకార అధికారి మానస, ఎన్నికల అకౌంటింగ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# రేపు, ఎల్లుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఉండదు

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ పాషా

*ప్రభాతవార్త, వరంగల్ :*

ప్రజాపాలన దరఖాస్తులు ఆదివారం, సోమవారం స్వీకరించబడదని గ్రేటర్ వరంగల్ మునిషపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ పాషా తెలిపారు. ఆది, సోమవారాలు ప్రభుత్వ సెలవుదినాలుగా ప్రకటించిన దృష్ట్యా రెండు రోజులు బల్దియా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ, స్వీకరణ ఉండదని చెప్పారు. మంగళవారం నుంచి శనివారం వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. రేషన్‌కార్డు లేని వారు కూడా వారి ఆధార్ కార్డు జిరాక్స్ జతపర్చి దరఖాస్తు చేయవచ్చునని చెప్పారు.

# అర్హులైన లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకోవాలి

*మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త*




ప్రజాపాలన కార్యక్రమం కింద అభయహస్తం గ్యారెంటి పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డు ఆర్టీసీ కాలనీ వద్ద కమ్యూనిటి హాలులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సంద ర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక ప్రగతి పెంచేందుకు పథకాలు అమలు చేయాలని గొప్ప ఉద్దేశంతో ధరఖాస్తులు కోరుతున్నామన్నారు. ధరఖాస్తులను అధికారులే ఉచితంగా అందజేస్తారని ఎట్టి పరిస్థితుల్లోనూ జీరాక్స్ తీయరాదన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌తోపాటు ధరకాస్తు ఫారాన్ని అందజేయాలన్నారు. ధరఖాస్తులో తప్పులు లేకుండా నింపేందుకు సిబ్బందిని కూడా నియమించామన్నారు. జనవరి 6వ తేదీ వరకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారుల నుండి పూర్తి చేసిన ధరఖాస్తులను స్వీకరించి రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, మున్సిపల్ కమిషనర్ ఉపేందర్, వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఆర్.ఐ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన రాఘవరెడ్డి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శ్రీరాజేశ్వరి గార్డెన్స్‌లో గడ్డం ప్రభావతి దేవదాస్ ఏకైక పుత్రుడు క్రాంతి వరుణ్-మానసల వివాహ వేడుల్లో డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్లు సందెల వియ్‌కుమార్, వస్కుల శంకర్, కాజిపేట రెడ్డి సంఘం ప్రెసిడెంట్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనయిర్ నాయకులు, విద్యాసాగర్, అర్చన, గడ్డం ప్రసాద్, అశోక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.